వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 31, అక్టోబర్ 2023 | 16 పేజీలు




## ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ చర్యలు..

భారత ఎన్నికల కమీషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితీష్ వ్యాస్




ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సక్రమంగా..

2లో..

## యూత్ ఓట్లపై రాజకీయ పక్షాల.. ఫోకస్



- యువత ఓట్లతోనే అభ్యర్థుల భవితవ్యం
- ప్రశ్నాపత్రాల లీకేజి, పరీక్షల వాయిదాతో అసంతృప్తి
- నిరుద్యోగులను ఆకర్షించేలా

వివరాలు 2లో..

ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్

ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకున్నప్పుడే సమర్థవంతమైన ప్రభుత్వం ఏర్పడి ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది. ప్రపంచంలో అధ్యక్షతరహా ప్రభుత్వం పార్లమెంటరీ తరహా ప్రభుత్వాలు ఉన్నాయి. అధిక జనాభా కలిగిన దేశాల్లో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం అమలు జరుగుతుంది. భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం అమలు చేస్తుండడంతో ఓటు ప్రాధాన్యత పెరిగింది. ఓటు విలువ వెలకట్టలేనిది. ఎన్నికలు వచ్చాయంటే పండుగ వాతావరణం నెల కొంటుంది. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియో గించు కుంటారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల భవితవ్యం ఓటర్లపై ఆధారపడి ఉంటుంది. అందుకే అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం సర్వసాధారణం. ఒకటికి నాలుగుసార్లు ఓటర్ల ఇండ్ల చుట్టు తిరుగుతూ ఓటు వేసి గెలిపించాలని కోరుతుంటారు. ఈ క్రమంలోనే ప్రతి 5 సంవత్సరాలకొకసారి ఎన్నికలు నిర్వహిస్తారు. రాష్ట్రంలో

## ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల... పాత్ర కీలకం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పీఓ, ఏపీవో, ఓపీఓలు సమన్వయంతో కలిసి ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు -2023లో ఎన్నికల విధులకు కేటాయించిన పీవో, ఏపీవో సిబ్బందికి శిక్షణ తరగతులను జనగామ పట్టణంలోని ఏబీవీ డిగ్రీ కాలే జీలో సోమ వారం నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా

2లో..

## సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై... ఫిర్యాదు చేయాలి

2లో...

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా




ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా సోమవారం ప్రకటనలో తెలిపారు. ప్రజలు సి-విజిల్ యాప్‌ను తమ ఫోన్‌లలో ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని తమ చుట్టు పక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకు రాఆవలని, 24గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నంబర్‌లను గోప్యంగా ఉంచనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా ప్రకటనలో తెలిపారు.

## కష్టం ఉన్నచోట కాంగ్రెస్ ఉంటుంది

16లో..

ఎమ్మెల్యే సీతక్క



కొత్తగూడ అక్టోబర్ 30 ప్రభాతవార్త

ప్రజలు కష్టాల్లో ఉన్నారంటే కాంగ్రెస్ పార్టీ అక్కడ ఉండి ఆదుకుంటుందని ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గుంజేడు ముసలమ్మ దేవస్థానంలో అసెంబ్లీ టికెట్ వచ్చి నందున ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుంజేడు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ప్రతి ఇంటికి రూ.500 లకే గ్యాస్ సిలండర్, పింఛన్ దారులకు రూ.4000 లు, ప్రతి ఇంటికి 200 యునిట్ల విద్యుత్, 5 లక్షలకు ఇందిరమ్మ ఇల్లు, కళ్యాణ లక్ష్మితో పాటు తులంబంగారం ఇస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గృహలక్ష్మి పేరుతో మోసం చేసింది తప్ప ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు. పోడు భూముల పై పనికి రాని హక్కు పత్రం ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే శాశ్వత హక్కు పత్రం ఇస్తూ భూమి మార్పిడి కూడా చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ద్వారానే పోడు భూములు వచ్చాయని అన్నారు. కేసీఆర్ గెలువగానే 500 కోట్లుపెట్టి ఇల్లు...

# ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ చర్యలు..

**మొదటి పేజీ తరువాయి :**

నిర్వహించేందుకు అది కారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ భారత ఎన్నికల కమిషన్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి భారత ఎన్నికల కమీషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితిష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై సన్నద్ధతపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. నవంబర్ 3నుంచి ఎన్నికల పరీ శీలకులు క్షేత్రస్థాయి పర్యటన ఉంటు ందని, సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల విధులు సకాలంలో నిష్పక్ష పాతంగా నిబం ధనల మేరకు నిర్వ హించాలని, పారదర్శకంగా ఎన్నికల



ప్రక్రియ జరగాలన్నారు. ఈసమా వేశంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్డీఓ రామదేవి, ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటకు సాధ్యం కాలే

## దీంతో డోర్నకల్‌వైపు బెల్లయ్య చూపు ఇల్లందువైపు బలరాం

ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్

మానుకోట సీటు కోసం ముగ్గురు డాక్టర్ మురళీ నాయక్, బలరాంనాయక్ బెల్లయ్య నాయక్‌లు హోరాహోరీగా పోరాడినా చివరికి అదిష్టానం డాక్టర్ మురళీనాయక్ వైపే మొగ్గు చూపి అభ్యర్థిగా ప్రకటించింది. దీంతోఈ ఇద్దరు అదిష్టానంపై వత్తిడి పెంచి ఇక్కడ ఇవ్వకపోతే ఇవ్వకపోయ్యారు పక్క నియోజక వర్గాలైన డోర్నకల్ ఇల్లందులో ఇవ్వాలని వత్తిడి పెంచారు. దీంతో రెండవ లిస్ట్‌లోనే ఈనియోజక వర్గాల అభ్యర్థులను ప్రకటించాల్సి ఉండగా క్యాన్సిల్‌ను ముందుకు తెచ్చారు. డోర్నకల్‌కోసం బెల్లయ్యనాయక్ వత్తిడి పెంచగా ఇల్లందుకోసం బలరాం నాయక్ వత్తిడి తెస్తున్నాడు. దీంతో అదిష్టానంకు ఇబ్బందిగా మారింది ఎందుకంటె ఈ ఇద్దరు నేతలు పార్టీ ముఖ్యనేతలు పార్టీకి అవసరం కాని డోర్నకల్ కోసం రామ చంద్రు నాయక్, నెహ్రూ నాయక్‌లు నువ్వానేనా అనేరీతిలో పోటిపడుతున్నారు. అదిష్టానం సర్వేల ప్రకారం ఇస్తుందో లేదంటే పరతితో ఇస్తుందో తెలియదుకాని ఈ ఇద్దరిలో ఒకరి వస్తుందనేది ప్రచారంతోపాటు వాస్తం కూడా, కాని అనుహాయంగా బెల్లయ్యనాయక్ పేరు తెరపైకి రావడంతో ఈ సీటు ఎవ్వరి దక్కు తుందో అనే సందేహం ఏర్పడింది . ఇద్దరే అనుకుంటే మానుకోటవల్ల డోర్నకల్‌తో పాటు ఇల్లందు కుకూడా ఊహించని విదంగా కొత్త అభ్యర్థులు ముందుకువచ్చారు. కాంగ్రెస్‌లో గతఅనేక సంవత్సరాలుగా పార్టీనే నమ్ముకుని 24గంటలు పనిచేసిన వారిని కాదని గంటక్రితం పార్టీలో చేరిన వారికి టికెట్లు ఇస్తుఉండటంతో కాంగ్రెస్‌లో ఏదైనా సాధ్యమేఅనేదానికి రాజగోపాలల్ రెడ్డి ,ఝూన్సిరెడ్డి కోడలు ,రేవూరి ప్రకాష్ రెడ్డి ఇలా చెప్పుకుంటూపోతే లీస్ట్ పెద్దగానే ఉంటుంది . తమ సర్వేలో గెలుస్తారు కాబట్టిఇచ్చామని చెబుతున్న నేతలు పాలకుర్తి నియోజకవర్గం లో ఝూన్సిరెడ్డి ,తిరుపతి రెడ్డిలు పోటీలు పడటమేగాక పోటి కార్యక్రమాలు చేశారు అదిష్టానం ఝూన్సిరెడ్డివైపుగా నిలిచింది పేరు ప్రకటించముందే ప్రచారం కూడా చేశారు. కాని ఝూన్సిరెడ్డికి ఇండియా పౌరసత్వం లేక పోవడంతో రెండవ జాబితాలో కోడలును అభ్యర్థిగా ప్రకటించారు. అమెపేరు ఏసర్వేలో వచ్చింది ఒకవేళ వస్తే తర్వాత స్ధానం తిరుపతి రెడ్డిది ఉండాలి కాని అలా జరలేదు అంటేనే పరతికే అదికప్రాదన్యత ఇచ్చారు ఇక్కడ అట్లనే డోర్నకల్‌లో కూడా సర్వేలను పక్కన పెట్టి పార్టీకి కీలకంగా ఉన్న బెల్లయ్యనాయక్‌కు ఇస్తారాఅనే చర్చసాగుతుండగా బెలయ్య నాయక్‌ను మాత్రం పార్టీ ఏదోఒక విదంగా శాంతింప చెయ్యాల్సి ఉంటుంది డోర్నకల్ ఇస్తారా లేదంటే మరోఅవకాశం యంపిగా, రాజ్యసభ సభ్యుడిగా, ఎమ్మెల్సీ గాఇప్పిస్తారో లేదంటే డోర్నకల్ సీటు ఇస్తారో అనేదానిపై ఉత్కంఠతనెలకొంది. ఇక ఇల్లందుకు సంబందించి ఇలందు మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్యజడ్పి చైర్మన్‌గా ఉన్నా, ఇల్లందు నుండి ఎమ్మెల్యే పోటి చెయ్యడం కోసం గత 5ఏండ్లుగా ఈ నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజలతో మమేకం అవుతూనే ఉన్న అ క్రమంలోనే బిఆర్ఎస్‌ను వీడి పొంగులేటితో ప్రయాణం చేశాడు కనకయ్య ఇల్లందు నుండి పోటి కాయమనే విషయం నియోజకవర్గప్రజలకు తెలుసు పొంగులేటి కాంగ్రెస్‌లో చేరడంతో కనకయ్యకూడా కాంగ్రెస్‌లో చేరాడు నాడు కనకయ్యకు ఇల్లందు ఇచ్చె ఒప్పందంతోనే ఈ చేరికలు సాగాయి. కాని మానుకోటలో బలరాంకు సీటు దక్కక పోవడంతో ఇల్లందు ఇవ్వాలని పట్టు పడు తున్నాడు .మానుకోట ఇచ్చిఉంటే ఈ సమస్యవచ్చిఉండేదికాదు. ఇప్పటికే కనకయ్యఒక దఫా ఎన్నికల ప్రచారం ముగించుకుని రెండవదఫా ప్రచారంకు సిద్ధంగా ఉన్న ఈసమ యంలో బలరాం తనకు కావాలని పట్టు బడుతున్నాడు, మూడవ లీస్ట్‌లో హైకమాండ్ సర్వేలను అదారంచేసుకుని ఇస్తుందా? మరోవిదంగా ఇస్తుందో అనేది ఒకటి రెండురోజుల్లో తేల నుంది అప్పటిదాక ఉత్కంఠతే....

# ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

**మొదటి పేజీ తరువాయి :**

ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు పోలింగ్ అధికారులు కీలకపాత్ర పోషించాలని అందుకు కావాల్సి న అన్ని విషయాలపై అవగాహన కల్పించడంకోసం ఇప్పటికే మాస్టర్ ట్రైనర్స్‌చే శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు పోలింగ్ రోజు పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధులు ఏమిటీ అనేది స్పష్టంగా తెలుసుకోవాలని, అన్ని ఎన్నికల నిబంధన ప్రకారం నిర్వహించాలన్నారు.



పోలింగ్ రోజు పోలింగ్ ప్రారంభానికి 90 నిముషాల ముందు అన్ని పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్‌పోల్ నిర్వహించాలన్నారు. ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్, చనిపోయిన వారి వివరాలు, తదితర వివరాలను మార్క్ చేయబడి ఉంటుందని, ఓటువేయడానికి వచ్చే ఓటరు వద్ద నుంచి మొదటి ప్రాధాన్యత ఎపిక్ కార్డుతో (12రకాల) ఇతర ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డులను వినియోగించు కోవచ్చు నన్నారు. సోమ, మంగళవారాలు రెండురోజులు జిల్లా వ్యాప్తంగా పీవో, ఏపీవోలకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు పోలింగ్ సామాగ్రి తీసుకున్న తరువాత పోలింగ్ కేంద్రంలో కావాల్సి న ఏర్పాట్లను అన్ని పూర్తి చేసుకుని సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల విధులకు సంబంధించి ప్రతీ విషయాలు బుక్‌లెట్ రూపంలో అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్ర మంలో జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, ఎన్నికల నోడల్ అధికారులు అనిల్‌కుమార్, కె.రాము, వినోద్‌కుమార్, చౌడేశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, తహసీల్దార్ ఎం.మహిపాల్‌రెడ్డి, నాగదివ్య, శ్రీనివాస్‌రెడినడ, శిక్షణకోసం వచ్చిన పీవోలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**

సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా సోమవారం ప్రకటనలో తెలిపారు. ప్రజలు సి-విజిల్ యాప్‌ను తమ ఫోన్‌లలో ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని తమ చుట్టు పక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకు రావాలని, 24గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నంబర్‌లను గోప్యంగా ఉంచనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా ప్రకటనలో తెలిపారు.

## బిఆరెస్‌ను గెలిపిస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

### బిఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండా భిక్షపతి

హసన్‌పర్తి అక్టోబర్ 30 (ప్రభాతవార్త):



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆరెస్‌ను గెలిపిస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బిఆరెస్ పార్టీ సీనియర్ నాయ కులు హనుమ కొండ జిల్లా పద్మశాలి ఉపా ధ్యక్షులు కొండా భిక్షపతి అన్నారు. సోమవారం వర్దన్నపేట నియోజక వర్గం ఎమ్మెల్యే వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆరూరి రమేష్ ఆధ్వ ర్యంలో హసన్‌పర్తి మండలంలో బిఆరెస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కొండ భిక్షపతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ బిఆరెస్ పార్టీ అధ్యక్షులు పాపి శెట్టి శ్రీధర్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బ్లాక్ ఉపాధ్యక్షుడు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

కన్నాయిగూడెం (ప్రభాతవార్త):



సోమవారం ములుగుజిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ తాత మధు కర్, రోడ్డు భవనాల చైర్మన్, మెట్టు శ్రీను ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి కన్నాయిగూడెం మండల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొగ్గుల సుధాకర్ చేరారు. ఈ సందర్భంగా బొగ్గుల సుధాకర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రా న్ని అభివృద్ధి పథంలో నడిపించాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను చూసి తను కాంగ్రెస్ పార్టీ నుండి వీడి టీఆర్ఎస్ పార్టీలోకి చేరానని అన్నారు. అనంతరం ములుగు జిల్లా భారత్ రాష్ట్ర సమితి అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపారని అన్నారు. ములుగు నియోజకవర్గ ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్‌లో చేరి టిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించి ములుగు అసెంబ్లీ నియోజకవర్గమును అభివృద్ధి జరిగేందుకు తోడ్పడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బారాస జిల్లా నాయకులు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# యూత్ ఓట్లపై రాజకీయ పక్షాల పోకస్

**మొదటి పేజీ తరువాయి :**

నవంబర్ 30న శాసనసభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈసారి ఎన్నికల్లో యువత ఓట్లు ప్రధాన భూమిక వహించనున్నాయి. యూత్ ఓట్లు పెరగడంతో అభ్యర్థుల భవితవ్యం వారిపైనే ఆధారపడిందని అనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత అధికారపార్టీ బిఆర్ఎస్ మీద కొంతమేరకు గుర్రుగా ఉంది. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించి అమలు చేయలేదు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు కూడా సకాలంలో జారీ చేయలేదని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యువజన సంఘాలు, రాజకీయపక్షాలు ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ఎన్నోసార్లు ఆంద ోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టిఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ 2 పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకవ్వడం పరీక్షలు వాయిదా పడడం వ్యవహారం కోర్టు దాకా వెళ్లిన సంగతి తెలిసిందే. ఉపాధ్యాయ నియామకపరీక్ష నవంబర్ 20 నుంచి 30 వరకు జరగాల్సివుండగా వాయిదా పడింది. టిఆర్‌టి నోటిఫికేషన్‌లో కేవలం 5089 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయడం గడిచిన ఐదు సంవత్సరాలలో యువత విద్య, ఉద్యోగాల పరంగా కొంత నష్టపోవడం తదితరసమస్యలు అధికార పార్టీ అభ్యర్థులపై ప్రభావం చూప నున్నాయి. అనుకోని విధంగా యువత ఓట్లు పెరగడంతో వాళ్లను తమవైపు తిప్పుకునేందుకు అన్ని రాజకీయపక్షాల అభ్యర్థులు నానా పాట్లు పడుతున్నారు. కాని యువత ఏమి చేయనుందో వేచిచూడాల్సిందే. ఈసారి ఎలక్షన్ కమిషన్ కూడా ఓటర్ల నమోదు విషయంలో విస్తృత ప్రచారం చేపట్టింది. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికారులను అప్రమత్తం చేసి 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఓటర్ల సంఖ్య పెరిగింది. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ గ్రామాల్లో, పట్టణాల్లో యూత్‌ను తమవైపు తిప్పుకునేందుకు ఇన్‌చార్జిలను నియమించింది. సదరు ఇన్‌చార్జిలు వారితో నిత్యం మాట్లాడడం చర్యలు చేయడం కొనసాగుతుంది. యువతను అనుకూలంగా మలుచుకోకపోతే జరిగే నష్టాన్ని గుర్తించిన బిఆర్ఎస్ ముందస్తుగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి క్షేత్రస్థాయిలో ముందుకు సాగుతుంది. అదే విధంగా కాంగ్రెస్, బిజెపి తదితర పార్టీలు కూడా తాము అధికారంలోకి రాగానే పెద్దఎత్తున ఉద్యోగాలు భర్తీ చేస్తామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వారిని ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నాయి యూత్ ఓట్లు పార్టీల అభ్యర్థులపై ప్రభావం చూపి వారి భవితవ్యాన్ని నిర్ణయించనున్నాయి.

# కుక్కలు బాబోయ్ కుక్కలు..



(పరకాల- ప్రభాతవార్త)
పరకాల పురపాలక సంఘం పరిధిలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.దీని వలన చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు.ఆ వీధుల్లో గుండా వెళ్లాలంటే కుక్కలు ఎటువక్క నుండి కరుస్తాయేమోనని భయబేలెత్తుతున్నారు. జయా థియేటర్ నుండి బంధం రోడ్డు వెళ్లే రహదారిలో సుమారు 20 నుండి 30 కుక్కలు ఉండటంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి సమయంలో ఆ దారిలో వెళ్లాలంటే భయపడుతున్నారు.అదేవిధంగా పట్టణంలోని అకులవాడ, అధర్శనగర్, రాంనగర్ వైపు పాదచారులు నడవాలంటే ప్రాణాలు గుప్పెట్లో ఉంచుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది.నిన్నటికి నిన్న ఓ వాహనదారుడు ఆ దారి గుండా వెళ్తుండగా కుక్కలు వెంట పడటంతో వాహనాన్ని స్పీడుతో నడపగా అదుపుతప్పి క్రింద పడి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.ఇదే కాకుండా పట్టణంలోని పలు ప్రాంతాలలో విద్యార్థులు, చిన్నారులు ఇంటి నుండి బయటకు రావాలంటే అల్లాడిపోతు న్నారు.ఏదో ఒక చోట కుక్కల కారణంగా బండి నుండి క్రింద పడి గాయాలతో ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, అక్టోబర్ 30, ప్రభాతవార్త
నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన ఇటీవల భిక్షపతిని కాంగ్రెస్ వారు మాయమాటలు చెప్పి కాంగ్రెస్‌లోకి తీసుకోగా,సోమవారం స్వయంగా నెక్కొండ మండల పార్టీ కార్యాలయానికి వచ్చి నర్సంపేట అభివృద్ధి ఒక్క పెద్ది సుదర్శన్ రెడ్డితో సాధ్య అని మళ్లీ సొంతగూటికి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్ర మంలో ఎంపీపీ జాటోతు రమేష్ నాయక్, జడ్పిటిసి సరోజ హరికిషన్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సూరం రాజిరెడ్డి, మండల సీని యర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, బక్కి కుమారస్వామి, గుండ్రపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కరీం, సతీష్, హరీష్ పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నెక్కొండ, అక్టోబర్ 30, ప్రభాతవార్త
నెక్కొండ మండలం రామన్నకుంట తండాకు చెందిన గుగులోతు పకీర్ మరణించడంతో మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళి అర్పించి 5వేల రూపాయల ఆర్థిక సహాయన్ని నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్ రెడ్డి, రామన్నకుంట తండా పార్టీ నాయకులు పార్టీ అధ్యక్షులు గుగులోతు నరేష్, గుగులోతు భాస్కర్, బానోతు పుల్య, బానోతు బాలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు: నాయిని

ప్రభాతవార్త- సుబేదారి:
కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ముస్లిం మైనార్టీలు చేరారు. హన్మకొండ పోచమ్మ కుంటలోని ఫైన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం గ్రేటర్ వరంగల్ హన్మకొండ ఆరవ డివిజన్‌కు చెందిన సుమారు 300 మంది మహమ్మద్ ఆజాం ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి వారికి ఖండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం



అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలకు మభ్యపెట్టాడన్నారు. ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో ఏ ఒక్కరికి ఇందిరమ్మ ఉండ్లు ఇవ్వ లేదు. యువతకు ఉద్యోగాలు లేవు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ అందలేదు. ఒక్కడిఎస్సీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెలలోపే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జామీర్, మందసిర్, హబీబ్, సహదాబ్, సాక్లిన్, చోటు, అహ్మద్, ఖాజా, వసీం, సబీర్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వెస్ట్ ఏఐసిసి ఇంచార్జి సంజయ్ జాగిర్దార్, డివిజన్ అధ్యక్షుడు ఏ. శివాజీ, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, బాబాబాయ్, నాసీం,జాహన్, రహీమున్నీసాబేగం, గుంటి స్వప్న, బొమ్మతి విక్రమ్, మీర్జా, అజీజుల్లాబేగ్, డాక్టర్ పి.రామకృష్ణ, బన్ని లక్ష్మణ్, ఏదులాపురం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో దొంతికి అండగా నిలవాలి



చెన్నారావుపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త
అందరిని పలకరిస్తూ ఆపదలో ఆదుకునే దొంతి మాధవరెడ్డికి అసెంబ్లీ ఎన్నికల్లో అండగా నిలిచి గెలుపుకు సహకరించాలని అక్కల్‌చెడ గ్రామ సర్పంచ్ తూటి పావని అన్నారు.గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్‌లు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభు త్వానివి మాటలు తప్పా చేసిందేమీ లేదని అన్నారు.తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ఇచ్చిన హామీలు నెరవేర్చని బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు వీరన్న నాయక్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడ్యా వెంకన్న, ప్రధాన కార్యదర్శి చందర్, వార్డ్ సభ్యులు ఆకుల అశోక్, ఈర్ల అనూష శ్రీను, స్వామి, భూక్య రవి, నాయకులు బాదావత్ వీరు నాయక్, భూక్య సురేష్, పెద్దమ్మల రాజేందర్, ముత్యం భద్రయ్య, మైనార్టీ సెల్ మ్దల ప్రధాన కార్యదర్శి షేక్ కాయాజ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుక రామక్క, కర్రెద్ల రవి, బూత్ అధ్యక్షులు భూక్య రాజు, తేజావత్ శివ, ఒంటరి అశోక్, తేజావత్ స్వామి, పడిదం రాకేష్, ముత్యం పెద్ద రాజు, ఇస్లవత్ వీరు, కిషన్, గొడిశాల రాజు, చింల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### నాటుసారా స్థావరాలపై పోలీసుల దాడులు



గార్ల, అక్టోబర్30 ప్రభాతవార్త:
ప్రభుత్వ నిషేదిత నాటుసారా తయారు చేస్తున్న స్థావరాలపై పోలీసులు దాడులు చేసి స్వాదీన పరుచుకున్న సంఘటన మండలంలో సోమవారం జరిగింది. ఎస్సై జాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం గార్ల బయ్యారం సిఐ కె.బాబురావు ఆధ్వర్యంలో పోలీస్‌సిబ్బందితో మండలంలోని అంజనాపురం, తదితర గ్రామాలలో అక్రమంగా తయారుచేస్తున్న గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 500లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసి 10లీటర్ల గుడుంబాను స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. సంబందిత ముగ్గురు వ్యక్తులను తహశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ నిషేదిత గుడుంబాను తయారు చేసినా, అమ్ముకాలు జరిపిన చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ బాబురావు, ఎస్సై జాణోత్ వెంకన్న హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది శ్రీనివాస్, రామస్వామి, రాము, భద్రు, తదితరులున్నారు.

### మృతుని కుటుంబానికి బిజెపి నాయకుల పరామర్శ



కాటారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త
కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి గ్రామానికి చెందిన వి6 రిపోర్టర్ పెండ్యాల రంజిత్ కుమార్ తండ్రి పెండ్యాల ఆనం దం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం వారి దశదిన కర్మలో భాగంగా బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈపరామర్శలో బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, సీనియర్ నాయకులు ఉడుముల వెంకట్ రెడ్డి, మండల కార్యదర్శి బొంతల రవీందర్ తదితరులు ఉన్నారు.

### బిఆర్ఎస్‌కి వికలాంగుల ఫోరం కన్వీనర్ రాజీనామా

చెన్నారావుపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త
బిఆర్ఎస్ పార్టీ వికలాంగుల రాష్ట్ర నాయకులు,తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర కన్వీనర్,విజేపిసీ కో ఆర్డినేటర్,ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లకొండ కుమారస్వామి.ఆ పార్టీకి సోమవారం రాజీనామా చేసినట్లు తెలిపారు.ఈ మేరకు విలేకరులతో మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన రాజీనామా లుఖను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి పంపడం జరిగిందన్నారు.నాపై, మా కుటుంబపై భూకబ్జా దారుల దాడి చేస్తే ఇంత వరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎవరు కూడా పరామిర్శించలేదన్నారు.ఈ దాడిపై ఎందుకు స్పందించలే రాష్ట్ర కార్యదర్శిగా ఉండి బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా పని చేస్తూ ఇన్ని సం.రాలుగా బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ వస్తున్నాను.నాడు ఉద్యమంలో తెరాస పార్టీ నుంచి నేను గత 14 సం.రాలుగా ఇప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీ తరపున పని చేస్తున్నాను అన్నారు.






# పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**-డిసిసి కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి -బోర్లగూడెం రామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**



**మహాముత్తారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

బడుగు, బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని డిసిసి కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి అన్నారు. ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని బోర్ల గూడెం గ్రామంలో గల శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనతంరం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల గురించి కాంగ్రెస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడువలి, పిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, మాజీ జడ్పీటీసీ మడిపెల్లి సమ్మయ్య, కో-ఆప్షన్ సభ్యుడు నజీర్ ఖాన్, మహిళా మండల అధ్యక్షురాలు జాడి కీర్తి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు, మండల ఉపాధ్యక్షుడు రాజు నాయక్, బీసీసెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జాడీ రాజయ్య, కొర్లకుంట మాజీ సర్పంచ్ రాంనారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొండగోర్ల అశోక్, మాజీ ఎంపిటీసీ వావిళ్ల పాపయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు నవరాం, గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు అంతటి సంపత్, వార్డు మెంబర్ ముదరుకోళ్ల రవి, నాయకులు జంగిడి లచ్చయ్య, మాజీ డైరెక్టర్ సాంభశివా రెడ్డి, చకినాల రమేష్, మంద శ్రీను, పుల్యాల సంజీవ్, జాగరి రాజబాపు, కోడారి రాజేందర్, ముకులోత్ శ్రీరామ్, భీముని అశోక్, గుండెపు సాగర్, ఆసోదుల కుమార్, గుండాల మహేందర్, బొబ్బల కొమురయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర గణేష్, చేనపురి రాజు, పుట్టల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా పని చేయాలి

**-బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి, మండల మహిళ అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి -బిఆర్ఎస్ మహిళా గంగారం గ్రామ కమిటీ ఎన్నిక**

**కాటారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు సోమవారం గంగారం మహిళా గ్రామ కమిటీని నియమించినట్లు బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి, మండల మహిళ అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి ప్రకటించారు. గంగారం గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలుగా నీలాల రమ్య, ఉపాధ్యక్షురాళ్లుగా మారపాక



ప్రమీల, నీలాల సారక్క, ప్రధాన కార్యదర్శిగా రాజ పోచక్క, కార్యదర్శిగా నీలాల లక్ష్మీ, కోశాధికారిగా మంతెన రమ, కార్యవర్గ సభ్యులుగా మంతెన ముత్తక్క, మారపాక విజయ, మంతెన సుమలత, మంతెన వనజ, మారపాక దివ్య, మంతెన రాజక్క, చిట్యాల రాజక్క, మంతెన మల్లక్క, చిట్యాల లక్ష్మీ, మంతెన లింగమ్మ, మొలుగురి కొండక్క, నీలాల మమతలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు సమితి మండల అధ్యక్షుడు కుడుదుల రాజబాపు, మండల సీనియర్ నాయకురాలు బొల్లం రజిని, గ్రామశాఖ అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకులు చిట్యాల సమ్మయ్య, చీర్ల మల్లారెడ్డి, బందం రాజిరెడ్డి, బాపురెడ్డి, చిట్యాల కుమార్, చీపెల్లి చిన్ని మారుపాక సుదర్శన్, మారుపాక బాపు, మంతెన రాజేందర్, నీలాల రాజు, పాల్గొన్నారు.

## ప్రచార కమిటీ కో-కన్వీనర్‌గా నాయిని శ్రీనివాస్

**కాటారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్ తదితర సభ్యుల మేరకు ప్రచార కమిటీ కో-కన్వీనర్‌గా కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్‌ను నియమించినట్లు మండల ప్రచార కమిటీ కన్వీనర్ కుంభం రమేష్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ..నాపై నమ్మకంతో నియమించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దుద్దిళ్ల శ్రీనుబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రానున్న ఎన్నికల్లో శ్రీధర్‌బాబు గెలుపే లక్ష్యంగా పని చేస్తానని వారు తెలిపారు.

## కాంగ్రెస్‌లో పలువురి చేరిక

-పార్టీలోకి స్వాగతించిన ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబు



**కాటారం/మహాముత్తారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

కాటారం, మహాముత్తారం మండలాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.

## భూపాలపల్లిలో బిజేపి జండా ఎగురడం ఖాయం

-ఇంటింటా ప్రచార కార్యక్రమంలో డాక్టర్ కీర్తిరెడ్డి



**చిట్యాల, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో కాషాయం రంగు జండా ఎగరడం ఖాయమని బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని గిద్దెముత్తారం, కాల్వపల్లి, అందుకుతండా, వెంచరామి గ్రామాలలో బిజేపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులను అప్యాయంగా పలకరిస్తూ తన అభ్యర్థిత్వాన్ని ప్రజలు బలపరుస్తూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆడబిడ్డగా అభ్యర్థిస్తున్నాను..ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు రాజేందర్, మాచర్ల రఘు, ఉడుత వనక్క, మహేష్, నలలన శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస రావు, రఘుపతి, రవి, కుమార్, నీలం సంజీవరెడ్డి, సమ్మక్క, రమణ, ఆవుల ఐలయ్య, రమేష్, రాజు, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీధర్‌బాబు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

-ఎడ్లపల్లిలో ఆరు గ్యారంటీలపై విస్తృత ప్రచారం



**మల్హర్‌రావు, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో శ్రీధర్‌బాబు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గడపగడపకు కాంగ్రెస్ పార్టీ పథకాలు, మేనిఫేస్టోను ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు విరించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గార్యంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, సర్పంచ్ జనగామ స్వరూప-బాపు, రాష్ట్ర మత్స్యశాఖ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, గ్రామశాఖ అధ్యక్షుడు జంగిడి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేల్పుల రమేష్, ఎస్టీసెల్ అధ్యక్షుడు ప్రశాంత్, అక్కినవేన మాంతయ్య, లావుడ్య రవీందర్, తొగరి శంకర్, పంతకాని బాపు, మంథని సంపత్, రుద్రవేన మోహన్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా మేనిఫేస్టోను ఆదరించి..పుట్ట మధును గెలిపించాలి

**-పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు**

**-యామన్‌పల్లిలో బిఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం**



**మహాముత్తారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

ప్రజా మేనిఫేస్టోను ఆదరించి పుట్ట మధును గెలిపించాలని పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు అన్నారు. సోమవారం యామన్‌పల్లి గ్రామంలో ఇంటింటా ప్రజా మేనిఫేస్టోను వివరిస్తూ, రాబోయే కాలంలో మంథని నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పుట్ట మధును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా పేదింటి బిడ్డలకు పెండిండ్లు చేశారని, చదువుకునే విద్యార్థులకు హైదరాబాద్‌లో హస్టల్ వసతి కల్పించారని వివరించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, స్థానిక సర్పంచ్ బక్కయ్య, మండల ప్రచార కమిటీ కన్వీనర్ పక్కల రాజబాబు, పిఏసిఎస్ డైరెక్టర్ లింగమల్ల రాజయ్య, గ్రామశాఖ అధ్యక్షులు అట్టెం చంద్రయ్య, వార్డు మెంబర్ పంగ సంపత్ తదితరులు పాల్గొన్నారు.




# మీ వైఖరి ప్రకటించకుండా విమర్శలేలా..!

-బీసీజాక్ చైర్మన్ డాక్టర్ తిరునారి శేషు

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 30 ప్రభాతవార్త :

భారతీయ జనతాపార్టీ ప్రకటించిన బీసీ ముఖ్యమంత్రిపై కేటీఆర్ విమర్శలు చేయడం సమంజసం కాదని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునారి శేషు అభిప్రాయం వ్యక్తంచేశారు. సోమవారం సుబేదారిలో బీసీ నాయకుడు దారబోయిన సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ బీసీ ముఖ్యమంత్రిపై కేటీఆర్ పదవితో మారేదేమీ లేదని మాట్లాడారని, మరి పదవితో మారేదేమీ లేకపోతే కేసీఆర్ హామీ ఇచ్చిన మేరకు దళితుడిని ముఖ్యమంత్రి చేయాలని డిమాండ్ చేశారు. బీసీల అంతిమ లక్ష్యమైన రాజ్యాధికారంపై విమర్శలు చేయడం మీ అగ్రకుల ఆధిపత్య భావజాలాన్ని తెలియచేస్తుందని విమర్శించారు. అధికారం మీ చేతిలో ఉంది కాబట్టి బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడంలేదని, బడ్జెట్‌లో మూడు శాతం నిధులు కూడా కేటాయించడంలేదన్నారు. బీసీల అభివృద్ధి సంక్షేమం రాజ్యాధికారం అధికారంలో వాటాపై మీ వైఖరి స్పష్టం చేయకుండా బీజేపీ బీసీలకు ఇచ్చిన హామీపై విమర్శలు చేయడం కులం కన్నా గుణం మిన్న అని చెప్పడం భావ్యం కాదన్నారు. శాసనసభ ఎన్నికలలో పోటీ చేయడానికి బీసీలకు



కేవలం బీఆర్ఎస్ 22టికెట్లు కేటాయించడంతో బీసీల గురించి మాట్లాడే అర్హత మీకు లేదని, బీజేపీ ఇచ్చిన బీసీ ముఖ్యమంత్రి హామీని శాసనసభ ఎన్నికలలో పోటీచేయడానికి 40టికెట్లుఇస్తామనే హామీని స్వాగతిస్తున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు చిన్నాల యశ్వంత్ యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జంతుశాస్త్ర విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా ఆచార్య ఈసం నారాయణ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 30 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర విభాగ నూతన పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా ఆచార్య ఈసం నారాయణను రెండు సంవత్సరాల కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. ఆచార్య వెంకయ్య పదవికాలం పూర్తి కావడంతో ఈ ఖాళీ ఏర్పడింది. ఆచార్య నారాయణ 2007వ సంవత్సరంలో విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యులుగా ప్రవేశించారు. ఆచార్య నారాయణ పర్యవేక్షణలో 4డాక్టరేట్ పొందారు. వివిధ జాతీయ అంతర్జాతీయ సదస్సులలో 42కుపైగా పత్రాలు సమర్పించారు. ఆచార్య నారాయణ విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం ప్రొగ్రాం ఆఫీసర్‌గా జంతుశాస్త్ర విభాగ అధిపతిగా, ఎస్సీ ఎస్టీ సెల్ సంచాలకులుగా, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా పనిచేశారు. జాతీయ సేవాపథకం కోఆర్డినేటర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య నారాయణను అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగరాజు



పర్వతగిరి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాగరాజు సోమవారం ప్రారంభించారు. చౌరస్తా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నుంచి పర్వతగిరి, అన్నారం, పెద్ద తండా, ఏబి తండా, చింత నెక్కొండ, బట్టు తండా, మోత్య తండా, బురుగుమడ్ల గ్రామాల నుంచి భారీగా నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు భద్రయ్య, కల్లెడ పిఎసిఎస్ డైరెక్టర్ చిదురు కిష్టయ్య, చిదురు మల్లేషం, నాగుల వీరస్వామి తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక స్టేట్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ధర్మసేన, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ రావు, కుందూరు వెంకటరెడ్డి, జాటోతు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో టిడిపి ఔట్

పరకాల ఇంచార్జ్ గన్నోజు రాజీనామా

(పరకాల-ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీ బరిలో నిలబడదని ఆ పార్టీ అధినేత ప్రకటించడంతో ఉనికి లేకుండా పోయింది. ఈ మేరకు పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ గన్నోజు శ్రీనివాస్ చారి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పదవికి, పార్టీకి రాజీనామా చేయడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. ప్రధానంగా పరకాల సెగ్మెంట్‌లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్యే త్రిముఖ పోటీ నెలకొననుంది. 1994లో టిడిపి సిపిఐ పొత్తులో పోతరాజు సారయ్య విజయం సాధించాడు. 1999లో టిడిపి నుంచి బొజ్జపల్లి రాజయ్య గెలిచారు. 2014లో టిడిపి నుంచి గెలిచిన చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్‌లో చేరారు. టిడిపి నుంచి గెలిచిన ఎమ్మెల్యే బిఆర్ఎస్‌లో చేరడంతో టిడిపి క్యాడర్ అంతా ఆ పార్టీలో చేరడం గమనార్హం. ఇన్నాళ్లుగా టిడిపి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న గన్నోజు కూడా టిడిపి పార్టీకి రాజీనామా చేయడం ఇక్కడ ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది.

# బిజెపితోనే బీసీలకు రాజ్యాధికారం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్

పరకాల, అక్టోబర్ 30, ప్రభాతవార్త

నిరాశ నిస్పృహలలో అలమటిస్తున్న బీసీలకు బిజెపితోనే రాజ్యాధికారం వస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష కుమార్ అన్నారు. సోమవారం పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాటాడుతూ బీసీలకు గుణం లేదని మాట్లాడిన కేసీఆర్ బహిరంగంగా తెలంగాణ బీసీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలను గుర్తించిన బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించడంతో బిఆర్ఎస్ దొరలకు నచ్చట్లేదని దాంతో బీసీలకు గుణం లేదని కేటీఆర్ మాట్లాడటం బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని రెండు సార్లు మంత్రి అయిన గర్వంతో మాట్లాడుతున్న కేటిఆర్‌ను ఇంటికి సాగనంపే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలకు ఏమి న్యాయం చేశారో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని గుర్తు చేశారు. రాభోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ కాళిప్రసాద్‌రావు మాట్లాడుతూ 2014లో గెలిచిన కేసిఆర్ దళిత ముఖ్యమంత్రి చేస్తానని దళితులను మోసం చేసిన విషయం ఎవరు మర్చిపోలేదని గుర్తు



చేశారు. ప్రస్తుతం దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి, మైనార్టీ బందు అని సంక్షేమ పథకాల పేరు చెప్పి ఎవరికైనా పథకాలు అందించారా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు తప్ప సామాన్య ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి న్యాయం చేయలేదని గుర్తు చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, పట్టణ ప్రదాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, కొలనుపాక భద్రయ్య, సంఘ పురుషోత్తం, ప్లి వీరస్వామి పాల్గొన్నారు.

# విశ్వరూప మహా సభను విజయవంతం చేయాలి

-నియోజకవర్గ ఇన్చార్జి గోపాల్ మాదిగ

రాయపర్తి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

నవంబర్ 18న హైదరాబాదులో నిర్వహించే మాదిగల విశ్వరూప మమాసభకు పార్టీలకతీతంగా లక్షలాదిగా మాదిగలు వచ్చి విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జి మాసాని గోపాల్ మాదిగ అన్నారు. సోమవారం మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు వశపాక కుమార్ మాదిగ అధ్యక్షతన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 18న జరగబోయే విశ్వరూప మహా సభకు ప్రదానమంత్రి నరేంద్ర మోడీ విచ్చేయుచున్నారని తెలిపారు. శీతాకాల సమావేశంలో ఎస్సీల వర్గీకరణ చట్టబద్ధత కొరకు ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వాన మాదిగలంతా లక్షలాదిగా తరలివచ్చి మన మాదిగ సత్తా చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వశపాక చిన్న యాకయ్య, వశపాక ఐలయ్య, డీలర్ యాకయ్య, వశపాక మైసయ్య, రామస్వామి, వశపాక చంద్రయ్య, వశపాక నరసయ్య, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధమ శత్రువు బిఆర్ఎస్ రెండవ శత్రువు కాంగ్రెస్

-బిజెపి రాష్ట్ర నేత డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

పరకాల, అక్టోబర్ 30, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీకి ప్రథమ శత్రువు బిఆర్ఎస్, రెండవ శత్రువు కాంగ్రెస్ అని పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ పెసరు విజయ్ చందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిబద్ధత కలిగిన పార్టీ బిజెపి అని పరకాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని అన్నారు. పరకాల నియోజక వర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి నుండి ఎవరు పోటీ చేసిన తామంతా ఏకతాటిపై ఉండి గెలిపించుకుంటామని అన్నారు. బీసీలకు ప్రాముఖ్యత కల్పించిన ఘనత ప్రదానమంత్రి నరేంద్ర మోడీకి దక్కిందని గుర్తు చేశారు. రాష్ట్రపతిగా మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారిని నియ మించిన ఘనత ఒక బిజెపి పార్టీకే ఉందని అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రజలందరు బిజెపిని ఆదరించాలని కోరారు.

## దరియా తండా బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

రాయపర్తి, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మండలం దరయా తండా గ్రామంలో బిఆర్ఎస్ నూతన గ్రామ కమిటీని సోమవారం పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహా నాయక్, జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా తేజవత్ గోవిందు, ఉపాధ్యక్షుడు భూక్య యాకుబ్, ప్రదాన కార్యదర్శి తేజవత్ రమేష్, యూత్ అధ్యక్షుడు తేజవత్ సంతోష్, బూత్ కన్వీనర్ తేజవత్ సోమన్న, యూత్ ఉపాధ్యక్షుడు తేజవత్ సుధాకర్, పార్టీ కార్యదర్శి తేజవత్ బావు సింగ్, సోషల్ మీడియా అధ్యక్షుడు తేజవత్ నవీన్, కమిటీ సభ్యులు అంగోత్ అఖిల్, గౌతమ్, మోహన్, పూలమ్మ, సుగుణలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్, మార్గం సారంగం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ గెలుపును ఆపలేరు:దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ గెలుపును ఆపలేరని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు.సోమవారం నర్సంపేట పట్టణంలోని 3వ వార్డు వల్లబ నగర్‌లో ధీరం భరత్‌రెడ్డి, నాలం విజయ్ కుమార్, సముద్రాల సదానందం, ధీరం రవీందర్ రెడ్డి, ముత్యాల సాంబయ్య అధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ చేరికల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రాన్ని ఒక అసమర్థ ప్రభుత్వం పరిపాలిస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయ మాటలు చెబుతూ, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి ఉద్యోగులకు ఒకటవ తారీఖున జీతాలు ఇవ్వని దుస్థితి ఏర్పడిందని ఇలాంటి ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం వచ్చిందన్నారు.దళిత బంధు పేరుతో 1 యూనిట్ 10 లక్షల రూపాయలు ఒకరికి వస్తే 5గురు పంచుకునే దుస్థితి ఏమిటి అని ప్రశ్నించారు? గృహలక్ష్మి పేరుతో ఇల్లుకు ముగ్గులు పోయించి పునాదులు లేచిన తర్వాత బిల్లులు ఇచ్చారా? ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ,కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో సంపాదించిన డబ్బు సంచులతో బిఆర్ఎస్ నాయకులు దగ్గరికి వస్తారని అవన్నీ మన డబ్బులే వారిచ్చే వాటిని తీసుకుని ఇందిరమ్మ రాజ్యాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పరచడానికి నవంబర్ 30వ తారీఖున జరిగే శాసన సభ ఎన్నికలలో చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే



సోనియమ్మ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలు అమలులోకి వస్తాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం వచ్చిందని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ ఇంచార్జి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, మహిళా నాయకురాల్లు నూనె పద్మ, ఆడెపు రమాదేవి, పద్మాబాయి, అమల తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించిన నాయకులు



**నర్సంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

నర్సంపేట శాసనసభ బిఆర్ఎస్ పార్టీ పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా 10వ వార్డులోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి ప్రచారాన్ని బిఆర్ఎస్ ముఖ్య నాయకులు రాయడి రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్‌లు ప్రారంభించారు.నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని చెప్పి వార్డులోని ప్రతి ఇంటికి బిఆర్ఎస్ పార్టీ చేసిన పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని చెప్పడం జరిగింది.పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపుతోనే మన నియోజకవర్గంతో పాటు మన యొక్క వార్డులోని సమస్యలు పూర్తిస్థాయిలో తీర్చుకోవచ్చు అని చెప్పి ప్రతి గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి, దండు రాజు, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, పస్తం కృష్ణ, శెర్ల శ్రీనివాస్, దోనాల రవి, వల్లాల జనార్ధన్, నాగిశెట్టి ప్రవీణ్, పస్తం హనుమంతు, పస్తం రాము, గ్యార శ్రీకాంత్, నాడం సాంబయ్య, నాడెం ఇందిరా, బత్తుల మంగమ్మ, ఆవుల శ్రీకాంత్, బద్దెల రాజు, శీలం శ్రీను, కటకం లక్ష్మినారాయణ, శ్రీరామోజు రాము, కొలువుల శ్యామ్‌చ కడారి బాలరాజు, కొలువుల హరీష్, ఆడెపు రవీందర్, రాజేందర్, మహేందర్, గోపాల్, నగేష్, మహేష్, కుమారస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రధానం

**నల్లబెల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

పదో తరగతి 2022-23వ విద్యా సంవత్సరానికి గాను అధిక శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహ బహుమతులను మండలంలోని మేడపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోమవారం అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రిష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విడియాల గోపాల్‌రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు విడియాల సుధాకర్ ప్రతి సంవత్సరం అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు రూపేనా ప్రోత్సాహకంగా అందించే నేపథ్యంలో సుమారు 30వేల రూపాయలను



ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన భూక్య అఖిల్‌కు, నాలుగువేల రూపాయలు, నల్లబెల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన కొత్తపెల్లి శ్రీమల్లికి నాలుగు వేల రూపాయలు ఎర్రబోయిన నవ్యకు నాలుగు వేలు, రెండో స్థానంలో నిలిచిన వడ్లూరి భార్గవికి మూడువేల రూపాయలను అందజేశారు. ఇందులో భాగంగా మేడపల్లి ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యేక స్థానం కల్పిస్తూ అఖిల్‌కు మరో పదివేలు, ఇదే పాఠశాలకు చెందిన చెన్నమల్ల వరుణ్‌కు ఐదు వేల రూపాయలను అందజేశారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించిన దాతలను రాంపూర్ సర్పంచ్ చింతపట్ల సురేష్‌తో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**నర్సంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

19 వార్డులో ప్రచార నిమిత్తం ఎమ్మెల్యే గెలుపు కొరకు సోమవారం శ్రీ దుర్గా మాత అమ్మవారి గుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ది సుదర్శన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటూ ఇంటింటి ప్రచారం మొదలు పెట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 19, 20వార్డుల క్లస్టర్ ఇంచార్జ్ బండి రమేష్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ పెండ్యాల యాదగిరి, భూత్ అధ్యక్షులు మహదేవుని రాజు, వీరయ్య, బీసీ సెల్ అధ్యక్షులు పుల్లూరు స్వామి గౌడ్, పట్టూరి రాజయ్య, గుడికందుల సదానందం, మోడం సాంబయ్య, పోలబోయిన మురళి, మండల బాబు, మోడం స్వామి, దాసరి వెంకన్న, పోలబోయిన కట్టయ్య, కీసరి నరేందర్, దాసరి కొంద్రు, గద్దం ఉపేందర్, కావటి సదానందం, తాటికొండ శివ, గుడికందుల కుమార్, భాస్కర్, ఫోటో స్టూడియో కావటి అశోక్, యజ్జం రవి, సార కనకయ్య, సార చిరంజీవి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కడుదాం మరోమారు పెద్దిని గెలిపించుకుందాం



**నల్లబెల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

గతంలో నియోజకవర్గాన్ని ఎవరు చేయలేనంత అనతి కాలంలోనే అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరో మారు గెలిపించి అభివృద్ధికి పట్టం కడుదామని నల్లబెల్లి జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో స్థానిక రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్ది స్వప్న అనంతరం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి అధ్యక్షతన ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి బిఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాన్ని అందజేసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామానికి పక్కా రోడ్లు నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అని ఆమె గుర్తు చేశారు. నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే పెద్దిని మరోమారు ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, పార్టీ మండల ఇంచార్జి చెట్టుపెల్లి మురళీధర్‌రావు, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, మండల పార్టీ అధ్యక్షుడు ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు గోనె శ్రీదేవి, స్థానిక ఎంపిటిసి లక్ష్మిసామ్య, క్లస్టర్ ఇంచార్జిలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంగా ఉంటాము పెద్దన్నను గెలిపిస్తాము

– మున్సిపల్ కౌన్సిలర్లు




**నర్సంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

మున్సిపల్ పాలకవర్గం బిఆర్ఎస్ కౌన్సిలర్లలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని అందరము ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గుంటి రజిని కిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ దార్ల రమాదేవిలు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొంత మంది గిట్టని వారు బిఆర్ఎస్ కౌన్సిలర్లలో విభేదాలు ఉన్నాయని కొంత మంది పార్టీని వీడే పరిస్థితి ఉందంటూ అసత్యపు ఆరోపణలు చేయడం తగదన్నారు. పాలకవర్గం ఒక కుటుంబం లాంటిదని కుటుంబంలో వచ్చిన చిన్న చిన్న తగాదాలను తమకు తామే పరిష్కరించుకుంటామన్నారు. ఎవరో చెప్పిన అసత్యపు మాటలను నమ్మి మోసపోకూడదని నర్సంపేట పట్టణాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపిన పెద్ది సుదర్శన్‌రెడ్డి వార్డుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాడని మరోసారి ఆయనను గెలిపించుకొని పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కరోనా కష్టకాలంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజలకు వెన్నంటి ఉన్నాడని లేనిపోని విమర్శలు చేసిన ప్రతిపక్ష నాయకులు ఎక్కడ ఉండాలని ప్రశ్నించారు. తాము ఉద్యమ పార్టీ నుంచి వచ్చామని ప్రతిపక్ష పార్టీలు ఒక మాట అంటే వంద మాటలు అనే ధైర్యం మాలో ఉందన్నారు. అవసరమైన అపోహలు సృష్టిస్తే ఊరుకోమని ఏదేమైనా నర్సంపేటలో గెలిచేది పెద్ది సుదన్నే అని మరో సారి రాష్ట్రంలో ఏర్పడేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. కలిసికట్టుగా ఉంటూ పెద్దన్న గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మప్రసాద్, బానాల ఇందిరా, శీలం రాంబాబు, గోల్యానాయక్, వేల్పుకొండ పద్మ, మినుముల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నుండి కాంగ్రెస్‌లోకి

**నల్లబెల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కోదాటి వెంకన్న మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి దొంతి శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, ఉపాధ్యక్షులు మాలోతు మోహన్, ఐలయ్య, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

# కాంగ్రెస్ పార్టీతోనే దేశం, రాష్ట్రాభివృద్ధి

**లక్ష్మీదేవిపేటలో గ్యారంటీ స్కీముల ప్రచారంలో ఎంపిటీసీ బానోతు భాస్కర్, గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి**

వెంకటాపూర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీతోనే దేశం, రా ష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎంపిటీసీ బానోతు భాస్కర్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేటలో ములుగు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు, టీపీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశం మేరకు గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం ఆరు గ్యారంటీ స్కీములను ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందు పరిచిన గ్యారంటీ స్కీములు నిరుపేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడ్ వీరేష్ నాయక్, వార్డు సభ్యులు గాజవేని ధనుంజయ, పెరుమాండ్ల పున్నం, రంగిశెట్టి రవి, మాజీ ఉప సర్పంచ్ అల్లం కుమార స్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ నక్క సదయ్య, ఎస్సీ సెల్ గ్రామశాఖ అధ్యక్షులు నక్క శంకర్, సీనియర్ నాయకులు మడిపోజు మహేష్, మోడెం సాంబయ్య, గాజర్ల సమ్మయ్య, ఉప్పుల రవీందర్, యూత్ నాయకులు తుమ్మల రజనీకాంత్, దిగిని సంపత్, పెట్టెం తిరుపతి, దిగిని దేవేందర్, జోడు ప్రవీణ్, మామిడి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో బారీగా చేరికలు

**పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క**



మంగపేట అక్టోబర్30, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని గంపోనిగూడెంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు మండవ రామక్రిష్ణ ఆధ్వర్యంలో సోమవారం సుమారు 50మందికిపైగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ సిద్దాతాలు నచ్చడంతో తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే నమ్మకంతో వీరంతా ఆకర్షితులై ములుగు ఎమ్మెల్యే సీతక్క సమక్షంగా కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారిని సీతక్క పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో సీతక్క గెలిచి తట్ట మట్టి పోయలేదని అంటున్నారని తనను విమర్శించే నాయకులకు ములుగు జిల్లా అభివృద్ది కన్పించక పోవడం వారి అవివేకానికి నిదర్శ నమని, తనను విమర్శిస్తున్న నాయకులు ఎన్నితట్టల మట్టి పోశారో చూపించాలన్నారు. ములుగు జిల్లా, ఏటూర్‌నాగారం రెవెన్యూ డివిజన్, మల్లంపల్లి మండలం, గిరిజన యూనివర్సిటీ, ఇవన్నీ కావాలని ప్రభుత్వాన్ని అసెంబ్లీలో డిమాండ్ చేయడం జరిగిందని ములుగు జిల్లా సమస్యలపై అధికార పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని ఎవరైనా అడిగారా ఇప్పుడు అధికార పార్టీ నుండి ప్రచారం చేస్తున్న నాయకులైనా, తనను విమర్శిస్తున్న నాయకులు ఎవరైనా జిల్లా సమస్యలపైన మాట్లాడిన సందర్భం ఉందా అని సీతక్క ప్రశ్నించారు. మాటలు చెప్పే నాయకులు చాలా మంది ఉన్నారని వారిని వారిని ఎవరూ నమ్మరని సీతక్క విమర్శి ంచారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# ప్రజా సంక్షేమం.. కేసిఆర్ లక్ష్యం

**-ప్రజలు సుభిక్షంగా ఉండేది బీఆర్ఎస్‌తోనే -ఇంటిల్లిపాది కుటుంబాల్లో వెలుగులు ఈ పథకాలు -ములుగు జిల్లాను మరింత అభివృద్ధిలోకి దోహదం -అడుగడుగునా బడే నాగజ్యోతికి ప్రజలు బ్రహ్మరథం -సమ్మక్క సారలమ్మల దీవెనలే గెలుపుకు నిదర్శనం -జడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి**

మేడారం, ప్రభాతవార్త :

ప్రజాసంక్షేమమే కేసిఆర్ లక్ష్యమని, ప్రతి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులే కేసిఆర్ గెలుపుకు సాక్ష్యమని జడ్పీచైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మేడారాన్ని సందర్శించి సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకు న్నారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు ఘనస్వాగతం పలికారు. దేవతల దర్శనం అనంతరం గ్రామస్తులంతా బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ప్రజలు సుభిక్షంగా ఉండేది బీఆర్ఎస్ పార్టీతోనేనని, ఎన్నడూ కూడా ప్రజలను మర్చిపోలేదని ఆ విషయం తెలుసుకోవాలన్నారు. ఇంటిల్లిపాది కుటుంబాల్లో వెలుగులు నింపేదుకు ఎన్నో సంక్షేమ పథకాలు



కేసిఆర్ అమలు చేశారన్నారు. ములుగు జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు దోహదపడుతున్నా యన్నారు. తెలంగాణ ఏరియాలోనే ములుగు జిల్లాను ప్రకటించి అనతికాలంలోనే అభివృద్ధి నిధులు మంజూరు చేశారన్నారు. ఇదిలా ఉండగా మల్లంపెల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటిం చాలని, జిల్లాకు మెడికల్ కాలేజీను మంజూరు చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేస్తూ ఏజెన్సీ గ్రామాల విద్యార్థులు డాక్టర్లు చదివేందుకు వైద్యవృత్తిలో రాణించేందుకు, ములుగులో మెడికల్ కాలేజీ దోహదపడే విధంగా సహకరించాలని తెలిపారు. అడుగడుగునా బడే నాగజ్యోతికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మేడారం నుండి మొదలుకొని నార్లాపురం, పడిగాపురం, ఎలుబాక, బయ్యక్కపేట వరకు బడే నాగజ్యోతి ప్రచారం సాగింది. సమ్మక్క సారలమ్మల దీవెనలే గెలుపుకు నిదర్శనంగా ఉంటాయని పలు గ్రామాల ప్రజలు ఆశీర్వదించారు. ములుగు ఎన్నికల ఇంచార్జ్ సాంబారి సమ్మారావు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, మండల అధ్యక్షుడు దండుగల మల్లయ్య, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్దబోయిన వసంతరావు, పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, మహిళా ఆడబిడ్డలు, నార్లాపురం సర్పంచ్ చిన్నక్క, శివరాజు, సీనియర్ నాయకులు ముంద్రాతి రాజశ్రీ శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు ముంద్రాతి రాజమౌళి, ఆలేటి ఇంద్రారెడ్డి, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొర్నిబెల్లి శివయ్య, మాజీ చైర్మన్ రేగా నర్సయ్య, సల్లూరి లక్ష్మణ్, పలు బయ్యక్కపేట సర్పంచ్ గుర్రం రమా సమ్మిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పట్టి గోపాల్‌రెడ్డి, ఎనుగంటి భద్రయ్య, పాల్గొన్నారు.

## పత్తి మిల్లులను సందర్శించిన జిల్లా మార్కెటింగ్ అధికారి



నెక్కొండ, అక్టోబర్ 30, ప్రభాతవార్త

జిల్లా మార్కెటింగ్ అధికారి పాల కుర్తి ప్రసాదరావు సోమవారం నెక్కొ ండ మార్కెట్ పరిధిలోని దుర్గా కాటన్ ఇండస్ట్రీస్, భవాని కాటన్ ఇండస్ట్రీస్ పత్తి మిల్లులను సందర్శించారు. ప్రభుత్వం వారు ప్రకటించిన మద్దతు ధరకు సిసిఐ కొనుగోలు కేంద్రం (మిల్లులు) వద్ద అమ్ముకొనుటకు అన్ని ఏర్పాట్లు పరిశీలించి తగు సూచనలు తెలియజేసినారు.వీరితో పాటు నెక్కొండ మార్కెట్ కార్యదర్శి సిహెచ్ కృష్ణ మీనన్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగల పాలనను తరిమికొట్టండి

**-కాంగ్రెస్ పాలన వస్తేనే పల్లెల ప్రగతి సాధ్యం -బంధాల ఏరియాలో కాంగ్రెస్‌కు ఘనస్వాగతం -ఇంటింటి ప్రచారంలో గిరిజనుల మద్దతు -ములుగు ఎమ్మెల్యే సీతక్క**



మేడారం, ప్రభాతవార్త :

రాష్ట్రంలో దొంగల పాలన నడుస్తుందని, ఆ పాలన అంతం చేస్తేనే కాంగ్రెస్ పాలన అదికారంలోకి వస్తుందని, ప్రజలు సుభిక్షంగా ఉంటారని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండలంలోని బంధాల, లింగాల, బొల్లెపల్లి, అల్లిగూడెం, నర్సాపురం, గ్రామాలను సందర్శించారు. ఇంటింటి ప్రచారం చేపట్టగా కాంగ్రెస్ పార్టీకి గిరిజనులు అడుగడుగునా మద్దతు తెలిపారు. సీతక్క వెన్నంటి ఉంటామని ఈ సారి వచ్చే ఎన్నికల్లో తమ మద్దతు కాంగ్రెస్‌కేనని తెలిపారు. తప్పకుండా సీతక్కను గెలిపించుటకు తమ వంతు సాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ .. కరోనా సమయంలో సైతం పల్లెపల్లె చెరువుకు ప్రజలను ఆదుకుని ధైర్యం చెప్పానని అన్నారు. కరోనాతో బాధపడిన వారికి వైద్యం చేసేందుకు అధికారుల ద్వారా ఎంతో కృషి చేసానని అన్నారు. ప్రజల వెన్నంటి ఉండి సమస్యలను భుజాన వేసుకుని అభివృద్ధికి దోహదపడ్డానని అన్నారు. మళ్ళీతానను గెలిపిస్తే పల్లె ప్రగతి సాధించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు .ఈ కార్యక్రమంలో గిరిజన గ్రామాలలో పలువురు యువకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మాజీ అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముదురుకోళ్ళ తిరుపతి, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ కోడి సతీష్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.డీ.ముజాఫర్, పాకా రాజేందర్, పాక సాంబయ్య, సహకార సంఘం చైర్మన్ పులి సంపత్‌గౌడ్, జిల్లా నాయకుడు తండాల శ్రీనివాస్, రంగనబోయిన జగదీష్, జానాల సిద్దిరెడ్డి, లింగాల సర్పంచ్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

గోవిందరావుపేట ప్రభాతవార్త:



మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త నాలి నరసయ్య(70) అనారోగ్యంతో మరణించగా, విషయం తెలుసుకున్న జడ్పీ ఫ్లోర్‌లీడర్ తుమ్మల హరిబాబు, మండల అధ్యక్షుడు సాయిబాబా, గ్రామ కమిటీ అధ్యక్షులతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారి పిల్లల చదువు నిమిత్తం బిఆర్ఎస్ ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వారి కుటుంబానికి కార్యం నిమిత్తం మేరకు, ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు ఆదేశానుసారం జిల్లా పార్టీ నుండి రూ.5వేలు సురపునేని సాయికుమార్ అందజేశారు. జడ్పిటిసి తుమ్మల హరిబాబు రూ.2వేలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన లకావత్ నరసింహా నాయక్, పృథ్వీరాజ్ ఉట్ల గోవిందరావుపేట మీడి యా అండ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్, ఎంపీటీసీ వి స్వరూప, రామచందర్, పసరా గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి, బుర్ర సురేందర్ గౌడ్, వి చందర్ రాజు, సమ్మిరెడ్డి, వెంకట రమణయ్య, సురేష్, ఈ విజయ్, టి కళ్యాణ్, వెంకన్న, ఎం రమేష్, పి ఆంజనేయులు, ఎమ్ రమేష్, మండల నాయకులు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి...మీ సేవకుడిగా పనిచేస్తా

### ప్రజాదీవెన యాత్రలో గండ్ర సత్యనారాయణరావు

*భూపాలపల్లి, అక్టోబర్30, ప్రభాతవార్త*

భూపాలపల్లి నియోజక వర్గ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని ఒక్క అవకాశం ఇచ్చి మీకు సేవ చేసే భాగ్యం కలిగించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు కోరారు. ప్రజాదీవెన యాత్రలో భాగంగా భూపాలపల్లి మున్సి పాలిటి పరిధిలోని 15, 28, కాకతీయ కాలనీ, మిలినియం క్వార్టర్స్, మాదవరావుపల్లి కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజక వర్గంలోని సబ్బండ వర్గాల సంక్షేమం కోస పని చేస్తామని, నియోజక వర్గంను ప్రగతి పథంలో నడిపిస్తానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం 100 రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రకటించారు. ఈ యాత్రలో పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, పీసీసీ సభ్యులు చల్లూరి మదు, నాయకులు కన్నె బోయిన వేణుగోపాల్, బండి శ్రీనివాస్, అంబాల శ్రీనివాస్, కోసిగ చరణ్, బట్టు కర్ణాకర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కుర్మిళ్ల రజిత శ్రీనివాస్, ముంజాల రవీందర్, సీనియర్ నాయకులు బుర్ర కోంరయ్య, తోట రంజిత్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీలో బట్టు కర్ణాకర్ ఆద్వర్యంలో గంధం సంతోష్‌తో పాటు మరో 100 మంది పార్టీలో చేరగా గండ్ర సత్య నారాయణరావు కండువా కప్పి ఆహ్వా నించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో సోమవారం సీనియర్ పాత్రికేయులు బాలగోని రమేష్,



వెలిశాల సర్పంచ్ చింతలపల్లి విజయస్వామి, ఎండి నజరీస్ పర్వీన్ కమరుద్దీన్, వంగ నరేష్, బండి శ్రీను, జంగపల్లి ఓదెలు, గందం సురేందర్, ఎండి కమ్రుద్దీన్, ఎండి షబ్బీర్‌లు నియోజక వర్గ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు, డీసీసీ అద్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్ సమక్షంలో కాంగ్రేస్ కండువాను కప్పుకున్నారు.

# వైభవంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వస్వామి హనుమంత సేవా

*గార్ల, అక్టోబర్29 ప్రభాతవార్త:*

బ్రహ్మోత్స వాలలో భాగంగా మూడవరోజు మండల పరిధి మర్రిగూడెం గ్రామసమీపంలోని వేటవెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ఆదివారం రాత్రి శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీవేటవెంకటేశ్వరస్వామికి కపీశ్వర వాహనంపై హనుమంత సేవా వైభవంగా జరిపించారు. శ్రీవేట వెంకటేశ్వర స్వామి బ్రహోత్స వాలలో భాగంగా ఆదివారం ఆలయంలో అర్చకులు గ్రహణ అభిషేకం అనంతరం ఉదయం గం.9లకు నిత్య హవనము, బలిహరణ, రాత్రి గం.7లకు నిత్య హవనము, బలిహరణ, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అర్చకులు వేదమంత్రాలు, సన్నాయి మేళతాళాల నడుమ స్వామివారిని,



శ్రీదేవి, భూదేవి అమ్మవారలకు పట్టువస్త్రాలు, పూలమాలలతో ఘనంగా అలంకరించి ప్రత్యేకంగా పూలతో అలంకరించిన కపీశ్వర వాహనంపై అలంకరించారు.. రాత్రి గం.9.05లకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవేంకటేశ్వర స్వామి వారిని ఆలయ ఆవరణంలో అర్చకులు, భక్తుల జయ హో, జయహో, గోవిందా.. గోవిందా.. నామ స్మరణాలతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. హను మంతసేవను భక్తులు కనులారా వీక్షించి పునీతు లైనారు. ఈకార్యక్రమంలో దేవా దాయశాఖ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయ చైర్మన్ బాణోత్ అమర్‌చందర్, ఉపా ద్యక్షులు బూడిద రాణి, ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గం మేకల వెంక టేశ్వర్లు, మల్లం పరీక్షన్‌నరేందర్, మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, అర్చకులు రామాయణం రామా చార్యులు, యాదగిరి స్వామి, రమేష్ స్వామి, సత్య నారాయణ స్వామి, ప్రముఖులు తునిగర్ విజయ్‌దంపతులు, భక్తులు, అజ్మీర స్రవంతి, తదితరులున్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలి

*దుగ్గొండి, అక్టోబర్ 30, ప్రభాతవార్త*



ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మర్రిపల్లి గ్రామంలో వివిధ పార్టీల నుండి పెద్ది సమక్షంలో పలువురు చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. రైతులకు రెండు పంటలకు గోదావరి జలాలు, రైతుబందు, ఇన్సురెన్స్, వికలాంగులకు, వృద్దులకు, వితంతువులకు, బీడీ కార్మికులకు ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్ ప్రవేశపెట్టి అండగా నిలుస్తున్నారన్నారు. గ్రామాలు, తండాల్లో మౌళిక వసతులు కల్పించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అద్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, సర్పంచ్ నీలం పైడయ్య, నాయకులు వంగేటి అశోక్‌కుమార్, శంకేషి కమలాకర్, పెండ్లి రవి, దానం వీరేందర్, అంబరి రమేష్, దానం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీస్ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలి

### -మండల నోడల్ ఆఫీసర్ సరళ

*చెన్నారావుపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్తస*



సీస్ పరీక్షను సమర్థ వంతంగా నిర్వహించాలని నోడల్ ఆఫీసర్ బైరి సరళ అన్నారు. మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాలలో సీస్ పరీక్ష నిర్వహణ గురించి మండల నోడల్ ఆఫీసర్ మండలంలోని సీస్ పరీక్ష కేంద్రాల ప్రదానోపాధ్యాయులు,ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్‌లకు శిక్షణ కార్యక్రమంను సోమవారం నిర్వహించారు.ఈ స్టేట్ లెవల్ ఎడ్యుకేషన్ ఆచివేవ్మెంట్ సర్వే సీస్ పరీక్ష నవంబర్ 3వ తేదీన ఎన్‌సిఈఆర్‌టి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఈ పరీక్ష విద్యార్థుల అభ్యసన సామర్థ్యంలను పరిశీలించి విద్యా వ్యవస్థ తీరును అంచనా వేయుటకు ఈ సర్వే పరీక్షను నిర్వహించడం జరగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్సు పర్సన్ బాసాని రాయపురెడ్డి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనుపాటి పాపమ్మ, బోయినపల్లి ప్రభాకర్ రావు, ప్రదానోపాధ్యాయులు ప్రసన్న లక్ష్మి, సలీం, రవీందర్, జ్యోతి, యాకయ్య, వెంకన్న, కట్టస్వామి, ఇంద్రయ్య, ఈర్య, ఎల్లయ్య, హామీద బాను, దేవి, వెంకటేశ్వర్లు, విజేందర్, రవి, రమేష్, సంతోష్ కుమార్, విజయ్, సురేష్, శాంత మేరీ మరియు సీఆర్పీలు సంపత్, బాలు, శిల్ప, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*కురవి, అక్టోబర్30, ప్రభాతవార్త*

రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై నాయకులు, కార్యకర్తలకు కృషి చేయాలని ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పిలుపునిచ్చారు. సోమ వారం మండలంలోని అయ్య గారిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని సిఎం కేసిఆర్ కేవలం తొమ్మి దేండ్లలోనే చేసి చూపించారన్నారు. కేసిఆర్ నాయకత్వంలో రాష్టంలోని అనివర్గాలకు మేలు జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నీళ్లగోస, కరెంట్ కోతలు తప్పవన్నారు. ప్రజలు ఆలోచించి నిరంతరం అభివృద్ధికి పాటుపడే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమ్మేళనంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# నివురు గప్పిన నిప్పులా పరకాల సెగ్మెంట్ !

### -సంక్షేమ పథకాల అమలుపై నిరసన

### -ప్రాంతీయ పార్టీలకు రెండే ఛాన్స్‌లట !

*(పరకాల- ప్రభాతవార్త)*



నివురు గప్పిన నిప్పులా పరకాల సెగ్మెంట్ జనం నిరసన వ్యక్తం చేస్తున్నారు.దీనికి ప్రదాన కారణం సంక్షేమ పథకాల అమలు తీరేనని అంటు న్నారు. పరకాల సెగ్మెంట్‌లో ఏ ప్రాంతీయ పార్టీ అయినా రెండు సార్లకు మించి గెలవలేదు.ప్రస్తుత ఎన్నికల సమయంలో పరకాల సెగ్మెంట్‌లో నిశ్శబ్ద విప్లవం నెలకొంది. ఓటరు నాడిని పసిగట్టడం ప్రదాన పార్టీలకు అంతు బట్టడం లేదు.తొలుత బిఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించినప్పటికీ ఇక్కడ ఎలాంటి హల్ చల్ లేదు.కాంగ్రెస్ పార్టీ ముందస్తుగానే ప్రచారాన్ని చేపట్టడం గమనార్హం.ఆ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించడంతో అసమతి సెగలు రాజుకున్నాయి.ఈ క్రమంలో అధిష్టానం బుజ్జగింపు చర్యలకు శ్రీకారం చుట్టింది.ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచు కోటలా ఉన్న పరకాలలో సరైన నాయకత్వం లేక పతన స్థాయికి చేరుకుంది.ఆవు దూడ గుర్తు నుంచి చెయ్యి గుర్తు వరకు పరకాల సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ రాజ్యమేలింది.ప్రస్తుత ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు అంటూ హామీ ఇవ్వడంతో అధికార పార్టీలో గుబులు రాజుకుంది.దాంతో ఇష్టమొచ్చిన రీతిలో హామీద వర్షం కురిపిస్తోంది.ఒకవైపు దళిత బంధు, మైనార్టీ బంధు, బీసీ బంధు అర్హులకు అందని చందంగా మారాయి.అలాగే గృహలక్ష్మి పథకంతో మంజూరు పత్రాలు ఇచ్చి పునాదులకు ముగ్గులు పోసి ఒక్కొక్కరు రూ.1.50 లక్షల ఖర్చు చేసుకుని అప్పులతో గుండెలు బాదుకుంటున్నారు.దీంతో పరకాల సెగ్మెంట్‌లోని ప్రజలు అధికార పార్టీ పక్షంలో నిరసన వ్యక్తం చేయడం ఎక్కడ చర్చనీయాంశంగా మారింది.

# ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలి

### -జిల్లా అధికారి నరసింహారవు

*చెన్నారావుపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త*



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంత విలువైనదో ప్రతి ఒక్కరూ గుర్తించాలని జిల్లా నోడల్ అధికారి జిఎం ఇండస్ట్రీస్ నరసింహా రాములు అన్నారు.ఎన్నికల నియమావళి,ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం మండలంలో గ్రామీ పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో చెన్నారావుపేట, నెక్కొండ, మహిళా సంఘాల ప్రతినిధులకు, గ్రామ సంఘాల కార్యకర్తలకు,ప్రాజెక్టు సిబ్బందికి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ గోట్టే శ్రీనివాస్, జిల్లా నోడల్ ఆఫీసర్, అడిషనల్ సిడిపిఐ విద్యా, నోడల్ ఆఫీసర్ మండల తాసీల్దార్ ఫణి కుమార్, ఎంపడిఓ భారతి, ఎంపీఓ శ్రీధర్ రాజు సెక్టోరియల్ అధికారులుగా పాల్గొన్నారు.జిల్లా చోడల్ అధికారి నరసింహా రాములు మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగంలో ప్రతి పౌరుడు బాధ్యతను కూడా నిర్వర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రాజెక్టు మేనుజర్ ముక్కెర ఈశ్వర్, చెన్నారావుపేట మండల సమాఖ్య అధ్యక్షులు హైమ, నెక్కొండ అధ్యక్షులు లావణ్య, ఏపీఎంలు ఈశ్వర్, శ్రీనివాస్, అంగన్వాడీ సూపర్వైజర్లు మంజుల, టెక్నికల్ అసిస్టెంట్ రవికృష్ణ, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ మాణిక్యం, వెంకటేశ్వర్లు, రవిచ కట్టయ్య, సుజాత, మంజూల, రెండు మండలాల గ్రామ సంఘాల విఓలు శ్యామ్, ఏకాంబరం, అస్మా, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లికి మద్దతుగా బైక్ ర్యాలీ

*రాయపర్తి, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

మండలం కొండూరు గ్రామంలో రాష్ట్ర మంత్రి పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయకర్ రావుకు మద్దతుగా యువకులు సోమవారం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్ పాల్గొని బైక్ ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రదాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ కర్ర సరిత రవీందర్, ఉప సర్పంచ్ కొమ్ము రాజు, శ్యామ్ రావు, ఉపేందర్, కిషోర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గుడుసెల మాటున కామ్రేడ్‌ల కహాని

## చందాల పేరుతో పేదలను నిలువు దోపిడి
## ఖర్చులుకు ఇవ్వాలి లేకుంటే గుడుసే తీసేయాలి
## పైసలకు ఊరూరు తిప్పిండ్లు ఉసురు తీసిండ్లు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



గూడు లేని పేదల బతుకుల కోసం పోరాటం చేస్తూ నిల్వనీడ వచ్చేదాక పేదల పక్షాన నిలబడుతూ నిరంతరం పోరాటం చేస్తూ గుడిసే వచ్చేదాక వారికి అండగా ఉంటామని చెప్పుకునే కామ్రేడ్‌లు వారి పోరాటం ఏమో కాని గుడుసే వాసులను హింస పెట్టుడే ఎక్కువని సోమవారం ఖిలా వరంగలన మండలం రంగశాయిపేట ఏరియా సిపిఎం నాయకుల తీరుపై నిరసన వ్యక్తం చేసారు. చందాల పేరుతో నకిలీ బిల్లులతో నిలువు దోపిడి చేశారు. పార్టీ చందాలంటూ ఒక్కొక్క గుడిసే నుండి వెయ్యిల రూపాయలు వసూలు చేశారని నాయకులు నకిలీ రశీదు బుక్కులు తయారు చేసి వసూళ్ల కు పాల్పడ్డారని ఆధారాలతో భాధితులు కామ్రేడ్ ల దోపిడిని నిలదీశారు. ఖర్చులకు ఇవ్వకుంటే గుడుసే ఉండదు గూడు కోసం రాత్రి, పగలు అనక ప్రాణాలను సైతం లెక్కచేయాక విషపురుగుల మద్య జీవించిన పేదలను సమావేశాలకు, సభలకు అయ్యే ఖర్చులను గుడుసేకు ఇంత పైనలు ఇవ్వాలని ఇబ్బం దులకు గురిచేశారు ఆరోపించారు. ఊరూర తిప్పుకుంటూ పార్టీ చందాలు వసూలు చేయాలంటూ, గుడుసే లలో ఖర్చులకు గూడు లేని వారి కోసమే మా పోరాటం అని చెప్పుకుంటున్న కామ్రేడ్ లది గుడిసేల వెనుక పెద్ద కథ ఉందని వారిని చట్ట బద్దంగా విచారణ చేపట్టాలని కోరురు. అధికార పార్టీ ఆధుకుని పట్టాలు ఇప్పిస్తామని చెప్పారు. ఏది ఏమైన మేము బిఆర్ఎస్‌తో కలిసి నడిచి నన్నపునేని నరేందర్ కు మద్దతు తెలుపు తామని తెలుపుతూ ప్రజాసంఘాలు, మేదావులు, ప్రజలు మాకు తోడుగా నిలబడాలని కోరారు.

# నేను మీ ఇంటిబిడ్డను నిండు మనసుతో ఆశీర్వదించండి

## కేసిఆర్‌తోనే అభివృద్ధి, భావి తరాలకు భవిష్యతు
## తూర్పు నియోజకవర్గంలో బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు
## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 30, ప్రభాతవార్త



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 21, 22, 23, 13 డివిజన్లకు చెందిన యువత పెద్ద ఎత్తున తరలి వచ్చి పోచమ్మ మైదాన్ జంక్షన్ వద్ద ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు డిజె పాటలు, డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. భారీ క్రేన్ ఉపయోగించి గజమాలతో సత్కరించారు. భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం దేశాయి పేటలోని కెఆర్ గార్డెన్‌లో యూత్‌నాయకులు దిలీప్ రెడ్డి ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమానికి హాజరై కాంగ్రెస్, బిజెపి ల నుంచి యూత్ నాయకులు ఆఫ్రోజ్, కమల్, అక్బర్, తో పాటు సుమారు 150 మంది యూత్ సభ్యులు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా నరేందర్ మాట్లా డుతూ నియోజకవర్గంలోని యువత అంతా కేసిఆర్, కేటిఆర్ నాయ కత్వాన్ని బలపరుస్తూ తనకు అండగా నిలుస్తున్నారన్నారని అన్నారు. తనకు ఒకసారి అవ కాశం కల్పిస్తే నియోజకవర్గంలో జిల్లా కేంద్రం నూతన కలెక్టరేట్, నూతన బస్టాండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ 24 అంతస్తులు 1250 కోట్లతో దేశంలో ఎ క్కడా లేని సూపర్‌స్పెషాలిటీ, అంతర్గత సిసి రోడ్లు,డ్రైనేజీ ఏర్పాటు చేశా మన్నారు. 1945లో మండిబజార్ చౌరస్తాలో వేసి రోడ్లను తాను ఎమ్మెల్యే అయ్యాక మళ్లీ ఇప్పుడు రోడ్డు వేయడం జరిగిందన్నారు. సంక్షేమంలో భాగంగా ఆసరా పెన్షన్, దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసిఆర్ కిట్ ఇలా మరెన్నో సంక్షేమ పథకాలు కేసిఆర్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. కరోనా ఆపత్కర పరిస్థితుల్లో తాను ప్రజల వెంట ఉన్నాన్నారు. వరదల వచ్చినపుడు తాను ప్రజలకు అండగా ఉన్నాన్నారు. ఉద్యోగావకాశాల కోసం కోచింగ్ సెంటర్‌తానే స్వయంగా ఏర్పాటు చేశానని, దసరా ఉత్స వాలకు ఎన్నికల కోడ్ వల్ల ఏర్పాట్లకు ఇబ్బందులు కలిగితే తన తండ్రి ట్రస్టు ద్వారా వారికి సాయం చేసినట్టు తెలిపారు. నియోజవర్గ వ్యాప్తంగా అంతర్గత సిసి రోడ్డు పూర్తి అయ్యాయని అన్నారు. తూర్పు ప్రజల ఆశీస్సు లతో కేసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ తనను బ్రహ్మండమైన మెజార్టీతో గెలిపించాల్సి ందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ ఇంచార్జి మవురపు విజయ్ భాస్కర్‌రెడ్డి, యెలుగం లీలావతి, సత్యనారాయణ, కార్పొరేటర్ సురేష్ జోషి, డివిజన్ అధ్యక్షులు డివిజన్ ఇన్‌చార్జిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## వరంగల్ తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,బల్దియా కమిషన్ షేక్ రిజ్వాన్ బాషా
## ఎస్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి అధికారులతో సమావేశం

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 30, ప్రభాతవార్త



ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుని నమోదు చేయాలని వరంగల్ (తూర్పు) నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో 106 వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి అధికారులతో సమావేశం నిర్వహించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే 51 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గుర్తించామని, స్థానికంగా ఉన్న పరిస్థితుల దృష్టిలో ఉంచుకుని క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల స్వాధీన పరుచుకున్న నగదు, మద్యం తదితరాలను ఎప్పటికపుడు ఇఎస్ఎంఎస్ ఆఫ్‌లో నమోదు చేయాలని, అధికారులకు కేటాయించిన వాహనాలకు మౌంటెండ్ కెమరాలు అమర్చడం జరిగిందని, విధి నిర్వహణలో ఆ వాహనాలను మాత్రమే వినియో గించాలని, నవంబర్ 3నుంచి నోటిఫి కేషన్, నామినేషన్ల ప్రారంభం కానున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాటు చేయాలని అన్నారు. సి.విజిల్ ద్వారా నమోదు అయ్యే ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించాలని, సంబంధిత అధకారులు వారి పరిధిలో జరిగే పబ్లిక్ మీటింగ్ ప్రశాంతంలో అందుబాటులో ఉండాలని, రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభ పెట్టే నేపథ్యంలో ఆధారాలు సేకరించి స్టేట్‌మెంట్ రికార్డు చేసి ఎఫ్ఐఆర్ (కేసు) నమోదు అయేనయలా చూడా లని, సివిజిల్ యాప్‌లపై ప్రజల్లో అవగాహన పెంచా లన్నారు. ఈ యాప్ ప్రత్యేకతను తెలియజేయాలని పార్టీలు ఎన్నికల ప్రచారం నిర్వహించుకునే క్రమంలో సూచించిన టైం ప్రకారం మాత్రమే నిర్వహించాలని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవాలని పోలీసు కమిషనర్, తాను ఏ సమయం లోనైనా ఆకస్మిక తనిఖీలు నిర్వహి స్తామని తెలిపారు. అప్రమత్తంగా ఉండి నిబద్ధతతో విధులు నిర్వహించాలని ఆర్‌ఓ అన్నారు. ఈ సమావేశంలో ఎసిపి బోనాల కిషన్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.






# బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోండి

వరంగల్ క్రైం అక్టోబర్ 30 ప్రభాతవార్త:



తాత్కాలిక బాణాసంచా విక్రయాలకు అనుమతి కోసం ఆసక్తి కల్గిన వ్యక్తులు, సంస్థలు దరఖాస్తు వాలసిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్ని మాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్.ఓ.సి తో పాటు, ప్రైవేటు స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే స్థల యజమాని అనుమతి పత్రం,అలాగే ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబందిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం, పక్క నిర్మాణాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే పక్కవారి అనుమతితో పాటు పక్క భవన బ్లూ ప్రింట్ తో పాటు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఆదామతితో శాఖలో ఎనిమిది వందల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జమచేసినట్లుగా బ్యాంక్ చలాన్ తో దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. పూర్తి చేసిన దరఖాస్తులను నవంబర్ 6వ తేదీలోపు సంబంధిత జోన్లకు చెందిన డీసీపీ స్థాయి అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత తధికారులు బాణాసంచా అనుమతులు జారీ చేస్తారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ఆరూరి

హాసన్‌పర్తి అక్టోబర్ 30 ప్రభాతవార్త:



గ్రేటర్ వరంగల్ హాసన్‌పర్తి 66వ డివిజన్‌కు చెందిన పాపిశెట్టి శారద ఇటీవల గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు, బిఆరెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆరూరి రమేష్ సోమవారం స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను కలిసి పరమార్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట 66వ డివిజన్ పార్టీ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు చకిలం రాజేశ్వర్ రావు, వీసం సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పిట్టల కుమారస్వామి, ఇమ్మడి రాజేందర్, వల్లాల యాదగిరి, గిన్నారపు రవీందర్ పాక్స్ డైరెక్టర్ నేదునూరి సాయి చందు తదితరులున్నారు.

# సామాజిక తనిఖీ బృంద సభ్యులతో సమన్వయ సమావేశం

పర్వతగిరి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

పర్వతగిరి మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాచతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి మరియు సామాజిక తనిఖీ బృంద సభ్యులకు సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.సామాజిక తనిఖీ బృందాలు గ్రామాలలో సెప్టెంబర్ 1,2021 నుండి మార్చి 31,2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై తనిఖీకి రానున్నాయి.పంచాయతీ కార్య దర్శులు మరియు క్షేత్ర సహాయకులు రికార్డులను సకాలంలో అప్పగించి, సామాజిక తనిఖీ పారదర్శకంగా జరిగేలా సామాజిక తనిఖీ బృందాలకి సహ కరించాలని ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ పాక శ్రీనివాస్, ఎంపో సుశీల్ కుమార్, ఎస్ఆర్పి నరసయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది మరియు సామాజిక తనిఖీ బృంద సభ్యులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

# ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమపథకాలను ఇంటింటికి వివరించాలి

**-బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి**

*జఫర్‌గడ్, అక్టోబరు 30 (ప్రభాతవార్త :*
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్క కార్యకర్త గడప గడపకు తీసుకెవెళ్లాలని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జఫర్‌గడ్ మండలంలోని తిడుగు, సాగరం గ్రామంలో ఆత్మీయ సమ్మేళనం సమావేశం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా కడియం మాట్లాడుతూ రానున్న 28రోజులలో ప్రతీ కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం శక్తివంచన లేకుండా కృషిచేయాలని కోరారు. గ్రామాలలోని ప్రతీ ఓటరు దగ్గరకు వెళ్లి సీఎం కేసీఆర్‌నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది ఏళ్లలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలుపాలని సూచించారు. సీఎం కేసీఆర్‌ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాలను కులంకుశంగా వివరించాలని తెలిపారు. తనను గెలిపిస్తే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా లక్ష ఓట్ల మెజార్టీతో గెలువడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. గత పదిసంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు రైతులకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాకసుదర్శన్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరిరాజు, జడ్పీటీసీ బెబి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, పాక్స్‌చైర్మన్ తీగల కరుణార్‌రావు, పార్టీ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి రాజేష్‌నాయక్, కడారి శంకర్ పాల్గొన్నారు.

## తెలంగాణ జనసమితి పార్టీకి ఆకుల సతీష్ రాజీనామా

*జనగామ టౌన్, అక్టోబరు 30 (ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రానికి చెందిన తెలంగాణ జనసమితి రాష్ట్ర నాయకుడు ఆకుల సతీష్‌కుమార్ పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆకుల సతీష్‌కుమార్ సోమవారం తెలంగాణ జనసమితి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కోదండరామ్‌కు తన రాజీనామా లేఖను అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఏసీ నుంచి తెలంగాణ జనసమితి పార్టీ వరకు కోదండరామ్‌తో చేసిన సేవకు సంతోషంగా ఉందని, వ్యక్తిగత కారణాలు, వ్యాపార నిమిత్తం, పార్టీకి అనుకున్నంత న్యాయం చేయలేకపోతున్నందున పార్టీ రాష్ట్రనాయకునిగా, క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

## బీఆర్ఎస్‌లో చేరిన మాజీ జడ్పీటీసీ కిష్టయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



లింగాలఘణపురం మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ కిష్టయ్య ఇతర పార్టీ నాయకులు నలభైమంది బీఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, సర్పంచ్ శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో వారి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దండిగ అయిలయ్య, కొండేటి యాదగిరి, మేడుదుల మధు, మెట్టుభాస్కర్, సంబోజు లక్ష్మీనారాయణ, శంబోజు సత్యనారాయణ, దండిగ పర్వతాలు, బిట్ల వెంకటేశ్, పుట్ట బాలరాజు, సంబోజు రాజు, బైరిపాక భాష, కంచం శ్రీనివాస్, సంగి వెంకటేశ్, సంగి కుమార్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, బోయిని రాజు, గుర్రం బాలరాజు, గ్రామశాఖ అధ్యక్షులు దండిగ సత్యనారాయణ, దండిగ మహేష్, కూకట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కేంద్ర బలగాల కవాతు

*తరిగొప్పుల, అక్టోబరు 30 (ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండల కేంద్రంలో బీఎస్ఎఫ్ కేంద్ర బలగాల బృందం స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి ప్రధాన చౌరస్తా మీదుగా పలు కాలనీల లో సోమవారం కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఓటర్లు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. ఎన్నికలలో స్వేచ్ఛ భంగం కలగకుండా పోలీసులు అండగా ఉంటారని తెలిపారు. నర్మెట సీఐ ఎం.సాయిరమణ, తరిగొప్పుల ఎస్ఐ దూదిమెట్ల నరేష్, నర్మెట ఎస్ఐ శ్రీకాంత్, బచ్చన్నపేట ఎస్ఐ సతీష్, పోలీసు సిబ్బంది తయ్యబ్‌అలీ, శ్రీనివాస్, కనకరాజు, భిక్షపతి, ప్రదీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

*జఫర్‌గడ్, అక్టోబరు 30 (ప్రభాతవార్త :*



విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల కార్యదర్శి విజయ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఉన్న టిప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కళాశాల కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ చాలామంది నిరుపేద విద్యార్థులు స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదువుకున్నారని, వారికి సకాలంలో అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సకాలంలో స్కాలర్‌షిప్ ఫీజు, రియింబర్స్‌మెంట్ అందకపోవడంతో నిరుపేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. దానిని ప్రభుత్వం గుర్తించి విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షురాలు తేజశ్రీ, నాయకురాలు రాజేష్, హేమలత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలకుర్తి అభ్యర్థి ఝాన్సీ యశస్వినిరెడ్డికి ఘనస్వాగతం

*దేవరుప్పుల, అక్టోబరు 30 (ప్రభాతవార్త :*
దేవరుప్పుల మండలకేంద్రం బంజారా బస్టాండ్ వద్ద పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డికి దేవరుప్పుల మండలపార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి ఆధ్వర్యంలో భారీ జనసందోహంతో కార్యకర్తలు ర్యాలీగా స్వాగతం పలికి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి మంగళహారతులతో శాలువాకప్పి స్వాగతం పలికారు. అనంతరం బస్టాండ్ నుంచి కార్యకర్తలతో సింగరాజుపల్లి స్టేజీ వద్దగల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం మండలకేంద్రంలో జనగామ-సూర్యాపేట రహదారి ప్రధాన కూడలి వద్ద బాణసంచా, పూలమాలతో దేవరుప్పుల కాంగ్రెస్‌పార్టీ నాయకులు సత్కరించారు. ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ పాలకురినత నియోజకవర్గ అభ్యర్థి యశస్వినిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని, అధికారంలో కాంగ్రెస్ పార్టీయే వస్తుందని, ప్రతీ కార్యకర్త ఈ కొద్దిరోజుల్లో గెలుపుకు కష్టపడాలని తెలిపారు. అనంతరం పాలకుర్తిలోజరిగే కార్యకర్తల సమావేశానికి రానయలీగా బయలుదేరారు. కార్యక్రమంలో మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆశీర్వదించండి అభివృద్ధిచేసి మీలో ఒక్కరిలా ఉంటా

**-కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్వినీ ఝాన్సీ రెడ్డి అధిష్ఠానం తన పేరు ఖరారు చేసిన తరువాత మొదటిసారిగా పాలకుర్తి నియోజకవర్గానికి రాగా నియోజకవర్గ నాయకులు భారీ జనసందోహంతో స్వాగతం పలుకగా కుటుంబ సమేతంగా పాలకుర్తి సోమేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతంపలికి ప్రత్యేకపూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు ఝాన్సీ రెడ్డికి అందచేశారు. అనంతరం ఆలయం నుంచి పాలకుర్తి ప్రధాన చౌరస్తా వద్ద రాపాక సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ గజమాలతో స్వాగతంపలికి ర్యాలీగా కార్యకర్తలతో కలిసి స్థానిక బృందావన్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన కార్యకర్తల పరిచయ సమావేశంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య ఆధ్వర్యంలో పాల్గొన్నారు.

– నా బలం బలగం పాలకుర్తి నియోజకవర్గ ప్రజలే..: పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి

తాను ప్రజా సేవచేయడానికి అమెరికా వదిలి కుటుంబ సభ్యులను సైతం వదిలి సేవచేయాలనే ఉద్దేశంతో పాలకుర్తి



నియోజకవర్గానికి కాంగ్రెస్‌పార్టీ తరుపున అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొనడానికి వచ్చానని, మంత్రి ఎర్రబెల్లి తన అధికారంతో భారతపౌరసత్వం రాకుండా అడ్డుకున్నారని, ఎలాగైనా పాలకుర్తి ప్రజలకు సేవచేయాలని కుటుంబ సభ్యులు అందరితోకలిసి తన కోడలు యశస్విని పేరును అధిష్ఠానంకు చెప్పగా అందుకు సానుకూలంగా స్పందించి యశస్విని పేరు ఖరారు చేయడంపట్ల హర్షం వ్యక్తంచేస్తూ సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. నాబిడ్డలాంటి కోడలు యశస్విని పాలకుర్తి నియోజకవర్గ ప్రజల చేతుల్లో పెడుతున్నామని తనను ఆదరించి గెలిపించాలని, ప్రతీ ఒక్క కార్యకర్తకు నాయకులకు పేరుపేరున వందనాలు తెలియచేశారు.

– కార్యకర్తల్లో కొత్త ఉత్తేజాన్నినింపిన..: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి

కాంగ్రెస్‌పార్టీ అధిష్ఠానం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించినందుకు పార్టీ పెద్దలు సోనియా,రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బృందావన్ గార్డెన్‌లోజరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అతి చిన్నవయసులో పార్టీ టికెట్ కోసం నాపై నమ్మకంతో మాతో సహకరించిన పాలకుర్తి నియోజకవర్గ కార్యకర్తలకు, నాయకులకు ముఖ్యంగా ఝాన్సీ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అమెరికాలో కోట్ల ఆస్తి వదిలి పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో మా అమ్మలాంటి అత్త ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం రాజకీయ రంగ ప్రవేశం చేశానని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించాలని, ప్రతీ ఒక్కరికి అందుబాటులో ఉండి నియోజకవర్గంలోని ప్రతీ సమస్య నా సొంత సమస్యగా భావించి కృషిచేస్తానని తెలిపారు. మనమంతా ఒక కుటుంబంలా ఉండి గెలుపు దిశగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండలనాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# నయవంచక పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదింపాలి

**-జనగామ కాంగ్రెస్‌పార్టీ**

**అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**



బచ్చన్నపేట, అక్టోబరు 30 ప్రభాతవార్త : నయవంచక పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని జనగామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బసిరెడ్డిపల్లి, కొడ్వటూరు, కేసిరెడ్డిపల్లి, బోనకల్లూరు, లక్ష్మాపూర్, బండనాగారం గ్రామాల్లో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా కొడ్వటూరు సిద్దేశ్వరాలయంలో ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ప్రతాప్‌రెడ్డికి మహిళలు కార్యకర్తలు డప్పుచప్పుళ్లతో ఘనస్వాగతంపలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ ప్రాంతం గత పదేళ్లగా స్థానికేతరులతో దోపిడికి గురవుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కొంత దోచుకుంటే సేవపేరుతో ఉన్నదంతా దోచుకోవడానికి స్థానికేతరుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి వస్తున్నాడని, ఎమ్మెల్సీగా ఈ ప్రాంతానికి చేసింది ఏం లేదని తీవ్రంగా విమర్శించారు. పదేళ్ల కాలంలో జనగామ ప్రాంతం వెనుకబడిందని, బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని చెప్పి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను కేసీఆర్ మోసం చేశాడని అన్నారు. స్థానికేతరులను తరిమికొట్టి స్థానికుడనైన తనను రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చేతిగుర్తుకు ఓటువేసి కాంగ్రెస్‌పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలవగానే కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి చేరవేస్తామని అన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతీ సమస్యను ప్రణాళికా బద్దంగా పరిష్కరి స్తానని తెలిపారు. 24గంటల కరెంటుపేరుతో తొమ్మిది గంటలు ఇచ్చి మిగతా కరెంటును ఇతర రాష్ట్రాల కు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కంచరాములు, నల్లగోని బాలకిషన్, వంచ వెంకట్‌రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, జంగిటి విద్యానాథ్, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, ఎండి.మసూద్, గంగం బుచ్చిరెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు బొమ్మెర్ల వేణు వందన, మల్లం శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, రమేష్, కృష్ణ, కర్ణాకర్, బాల్‌రెడ్డి, గణేష్, దండుగల మోహన్‌రెడ్డి, లక్ష్మయ్య, రమేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను ఇస్తుంది కాంగ్రెస్

**- ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర**



చిల్పూర్, అక్టోబరు 30 ప్రభాతవార్త : స్టేషన్‌ఘన్‌పూర్ మండలపరిధిలోని రాఘవాపూర్, మీదికొండ, కొత్తపల్లి గ్రామాల్లో సోమవారం రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇందిరతో స్థానిక ప్రజలు మాట్లాడుతూ నాయకులు ఇప్పటివరకు ఏమీ పట్టించుకోలేదని, మాకు సరైన రోడ్డుసౌకర్యం లేదని, ఇండ్లు కట్టించలేదని, విద్యార్థులకు సరైన పాఠశాల లేదని, ప్రభుత్వ ఆస్పత్రి కూడా లేదని, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని, రాఘవాపూర్ ప్రధాన రహదారిపక్కన సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఆనాడు కాంగ్రెస్ హయాంలో కేటాయించిన ఇండ్ల స్థలాలను మళ్లీ అక్కడ నివసిస్తున్న ప్రజలకు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ సమయంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లలోనే ఉంటున్నామని, కేసీఆర్ ఒక్క ఇల్లుకూడా కట్టించలేదని తెలిపారు. ఈసందర్భంగా సింగపురం ఇందిర మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్‌పార్టీ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిందికానీ నేటి కేసీఆర్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల గడిచినా ఒక రైతుకు పూర్తిగా రుణమాఫీ చేసిన దాఖలాలు లేవని,కొత్తగా రుణాలు ఇచ్చిన సందర్భం లేదని, ఆనాడు రైతులకు సబ్సిడీ కింద ఎరువులు, వ్యవసాయ పనిముట్లు డ్రిప్‌పైపులు అందించిన ఘనత కాంగ్రెస్‌పార్టీకే దక్కుతుందన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీకే ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యువజననాయుకులు పాల్గొన్నారు.

# మాయమాటలతో ప్రజలను మోసంచేస్తున్న కేసీఆర్

**-బీజేపీ అభ్యర్థి ఆరుట్ల దశమంత్‌రెడ్డి**



తరిగొప్పుల, అక్టోబరు 30 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు మాయమాటలు చెబుతూ మోసం చేస్తున్నాడని జనగామ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. సోమవారం తరిగొప్పుల మండలంలోని సోలిపూర్, పోతారం, అక్కరాజుపల్లి, నర్సాపూర్, అబ్దుల్‌నాగారం, తరిగొప్పుల గ్రామాలలో గడపగడపకు ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఈసందర్భంగా బీజేపీ విధానాలను నచ్చిన పలువురు వివిధ పార్టీలను వీడి దశమంత్‌రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు మాయమాటలు చెబుతూ మోసం చేస్తున్నాడని, ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అందించలేదని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తరువాత దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్న విషయం పక్కనపెట్టి దళితులకు మూడు ఎకరాల భూమి అని, డబుల్ బెడ్‌రూం ఇల్లు, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇలా ఏ ఒక్కటికూడా తాను పూరినతస్థాయిలో అందించలేదని మండిపడ్డారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం నిధులతో శ్మశాన వాటికలు, రైతువేదికలు, డంపింగ్‌యార్డులు, పల్లెప్రకృతి వనాలు, మరుగుదొడ్ల నిర్మాణాలు ఇస్తుంటే కేసీఆర్ మా పాలనలో ఇస్తున్నామని గొప్పలు చెప్పడం తప్ప తాను రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. గ్రామ గ్రామాలను అభివృద్ధి చేయడంలో కేవలం బీజేపీకే సాధ్యమని, అటుకేంద్రం, ఇటురాష్ట్రంలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ తీసుకరావాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపుల శ్రీనివాస్, జిల్లా కమిటీ గిరిజన మోర్చ అధ్యక్షుడు రామకోటి, సిద్దిపేట జిల్లా యువమోర్చ అధ్యక్షుడు సురేష్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, బండప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏల సుందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

దేవరుప్పుల, అక్టోబరు 30 ప్రభాతవార్త : బంగారు తెలంగాణ సాధనకు బాసటగా నిలిచేందుకు బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ అభివృద్ధి పాలనకు ఆకర్షితులై ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలుపెరుగుతున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం బీఆర్ఎస్ దేవరుప్పుల మండల ముఖ్యనాయకులు ఏల సుందర్ ఆధ్వర్యంలో గత ముప్పై సంవత్సరాలుగా ఎలాంటి లబ్ధికి నోచుకోని మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ దళిత నాయకులు మంత్రి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో చింతపుల్లయ్య,జోగు యాదగిరి, జోగు ఎల్లయ్య, చింత మల్లయ్య, జోగు సంతోష్, బాకి ఉప్పలయ్య, భిక్షపతి, ఉప్పుల కొండయ్య, జలగం యాదగిరి, గడ్డం స్వామి తదితరులు ఉన్నారు. ఈసందర్భంగామంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతంపలికారు. కార్యక్రమంలో జోగు సోమనర్సయ్య, జోగుఐలుమల్లు, చింత యాదగిరి, ఉద్యమకారులుచింత పరుశరాములు, జోగు ఐలయ్య, ఉప్పల సోమయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# ప్రలోభాలకు గురికాకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలి

**-ఎస్ఐ శ్రావణ్‌కుమార్**

దేవరుప్పుల, అక్టోబరు 30 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలంలోని కడవెండి, కోలుకొండ, రామచంద్రాపురం గ్రామాలలో సోమవారం స్థానిక ఎస్ఐ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో కేంద్రబలగాలతో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ తమ ఓటుహక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా మద్యం, డబ్బు ఆశ చూపిస్తే పోలీసులను సంప్రదించాలని పిలుపునిచ్చారు. కవాతులో దేవరుప్పుల పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం

జనగామ, అక్టోబరు 30 ప్రభాతవార్త :



కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో సోమవారం శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన మండలపార్టీ అధ్యక్షుడు సిందెరామోజీ ఆధ్వర్యంలో గ్రామంలోని గ్రామదేవతలకు పూజలు చేశారు. అనంతరం బీఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపుకోసం ఇంటింటి ప్రచారం చేశారు. ఈసందర్భంగా కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని గ్రామప్రజలను కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న, ఎంపీపీ జ్యోతి రవీంద్రనాయక్, మండల ఎన్నికల ఇన్‌చార్జి భానుకిరణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, స్థానికసర్పంచ్ పుసుకూరి శోభ సంపత్‌రావు, దేశగాని సతీష్, ఆసిఫ్, దూలం సతీష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉషాదయాకర్‌రావు

దేవరుప్పుల, అక్టోబరు 30 ప్రభాతవార్త : దేవరుప్పుల మండలం లకావత్ తండా గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మూఢ కవిత భాస్కర్ కుమార్తె మోక్ష (సింధు) వివాహ వేడుకకు పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్‌ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం బోడ రమేష్‌కు ఇటీవల ప్రమాదంలో గాయపడగా పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, జడ్పీటీసీ పల్లా భార్గవి, సుందర్‌రాంరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, మడల పార్టీ కార్యదర్శి చింతరవి, స్థానిక సర్పంచ్ జాటోతు కవిత ఆనంద్,ఎంపీటీసీ లొద్య ఉపేందర్, గ్రామపార్టీ అధ్యక్షుడు లకావత్ లాలునాయక్, సీనియర్‌నాయకులు భోసింగ్, బాపూజీ పాల్గొన్నారు.




## కేటికే 5వ గనిలో విజిలెన్స్ వారోత్సవాలు

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్30, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో సోమవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. ఈనెల 30 నుండి నవంబర్ 5 వరకు వారం రోజులు పాటు నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని గని ఆవరణలో గని మేనేజర్ ఎండి జాకీర్‌హుస్సేన్ ఉద్యోగులచే సమగ్రత ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ లంచం తీసుకోవటం కాదు ఇవ్వటం నేరమని, పనులను నిజాయితీగా పారదర్శకంగా చేపట్టాలని కోరారు. సేఫ్టీ ఆఫీసర్ రావూరి చంద్రశేఖర్, ఇంజనీర్ కల్తీ రమేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గండ్ర దంపతుల పూజలు

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్30, ప్రభాతవార్త*



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్ వద్ద గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండలి పూజ కార్యక్రమంలో భాగంగా విశ్వస్కేణ పూజ, పుణ్యాహ వచనం, పంచగవ్య ప్రవహన, వాస్తుదోషపూజ, అభిమంత్రణ, దీక్షధారణ పూజ వేడుకలను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పూజ కార్యక్రమంకు నియోజక వర్గ ప్రజలు హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## గులాబీ గూటికి భారీగా వలసలు

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్30, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో సోమవారం సుమారు 200 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. బీజేపీ మీడియా సెల్ ఇంచార్జీ పోశాల రాజుతో పాటు, గోరికొత్తపల్లి మండలం వెంకటేశ్వరపల్లి, సుల్తాన్‌పూర్, గోరికొత్తపల్లి గ్రామాలకు చెందిన 200 మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అన్ని కుల సంఘాలకు భూములతో పాటు ఆత్మగౌరవ భవనాల కోసం నిధులను కేటాయించటం జరిగిందని అన్నారు. ముదిరాజ్ కులాలకు ఆయా గ్రామాల్లో కమిటీ హాల్స్ నిర్మాణంతో పాటు కుల దేవత పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణంకు నిధులను కేటాయించామన్నారు. అదే విధంగా పట్టణంకు చెందిన 11వ వార్డు కౌన్సిలర్ జుమ్ములాల్ రజిత, మోతే రాజు ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది బిఆర్ఎస్‌లో చేరారు.



## బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రచారం

*భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్30, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని పలు కాలనీలలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 4వ వార్డులో మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్‌లు మహ్మద్ ఇర్ఫానీ, నెరవట్ల కమలతో పాటు నాయకులు రాజీవ్‌నగర్ కాలనీలో ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో నాయకులు యూసుఫ్, రమేష్, ఆరీఫ్, బండారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటీర్లకు రెండవ రోజు కొనసాగిన శిక్షణ

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో కొత్తగా నియామకం అయినటువంటి పారా లీగల్ వాలంటీర్లకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని డీఎల్ఎస్ఏ హాలులో జరిగిన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కే.సురేష్ కుమార్ ప్రసంగించారు. మోటారు వెహికల్ చట్టం గురించి, రోడ్డు భద్రత, ఆక్సిడెంట్లు, ఇన్సూరెన్స్‌కి సంబంధించిన విషయాల గురించి వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. న్యాసేవాధికారి సంస్థ సిబ్బంది, వివిధ మండలాల నుండి వచ్చిన పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 :*

మణుగూరు పట్టణం ప్రముఖులు, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు భానుమతి మనువరాలు ఊయ్యాల వేడుకకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరై అంక్షింతలు వేసి చిన్నారిని ఆశీర్వదించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మేనిఫెస్టోలో అన్నివర్గాలకు సమన్యాయం

*అశ్వాపురం,అక్టోబర్30,ప్రభాతవార్త.*

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం చేకూర్చినట్లు ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. సోమవారం ఆయన మండలంలోని మిట్టగూడెం, బట్టీలగుంపు, కుమ్మరిగూడెం గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయ్యాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా కేసీఆర్ పాలనలో పల్లెలు అభివృద్ధిపథంలో దూసుకెళ్తున్నాయని, సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను నమ్మితే ప్రజలు మోసపోతారని తెలిపారు. నవంబర్30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో పినపాక శాసపసభ అభ్యర్థిగా తనను ఆశీర్వదించి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉపాధ్యాయురాలు మృతి

*పినపాక, అక్టోబర్ 30, ప్రభాతవార్త*

మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామానికి చెందిన ఎంపిపిఎస్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు అనూరాధ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. గత కొద్ది రోజుల నుంచి ఆమె అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందారు. ఆమె మృతి పట్ల టిఎస్‌టిఎఫ్ పినపాక శాఖ తరుపున సానుభూతి తెలిపారు.

## పాలకుర్తిలో కాంగ్రెస్ గెలుపు ఖరారు

### -మీ బిడ్డ యశస్విని ఆదరించాలి

### -కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి

*తొర్రూరు,అక్టోబర్ 30,ప్రభాతవార్త.*



ఆరు నూరైనా ఓడేది కారు అని పాలకుర్తిలో కాంగ్రెస్ గెలుపు ఖరారు అని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి పార్టీ టికెట్ పొంది తొలిసారి తొర్రూరు కు వచ్చిన సందర్భంగా పార్టీ శ్రేణులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డితో కలిసి తొర్రూరు కు వచ్చిన యశస్విని రెడ్డికి బతుకమ్మలు, కోలాటాలు, డప్పు చప్పుళ్ళు ఒగ్గుడోలు మోతలతో ఘన స్వాగతం పలికారు. తొర్రూరు శివారు పాల కేంద్రం నుంచి వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై భారీ వాహన ర్యాలీ నిర్వహించారు. డీజే మోతలు, టపాసుల శబ్దాలతో తొర్రూరు మారుమోగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ దయలేని దయాకర్ రావు మాటలు మరోసారి నమ్మి మోసపోతే గోసపడక తప్పదని, దయాకర్ రావు జమ్మిక్కులు, తాయిలాలకు ఆశపడితే మరో ఐదేళ్లు గోసపడక తప్పదని ఆమె అన్నారు. నియోజకవర్గంలో సరైన విద్యా వసతులు, వైద్య వసతులు కరువయ్యాయని గడిచిన 15 ఏళ్లలో దయాకర్ రావు చేసింది శూన్యమని 30 సంవత్సరాల క్రితం నుండి తాను ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని గిరిజన తండాల దుస్థితి చూస్తుంటే బాధ కలుగుతుందని అన్నారు. ప్రజలు తమ భవిష్యత్తును ఆలోచించుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. అధికారం ఎప్పుడు శాశ్వతం కాదని దయాకర్ రావు బెదిరింపులకు అధికార పార్టీ బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన పనిలేనదని, అండగా ఉంటూ అందరినీ కాపాడుకుంటానని కార్యర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, కార్యకర్తల జోలికొస్తే సహించేది అదని ఆమో హెచ్చరించారు. మ ంత్రి ఎర్రబెల్లి కాంగ్రెస్ కార్యకర_్తలపై కేసులు పెట్టి బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి గెలవాలని చూస్తున్నాడన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి బెదిరింపులకు గురి చేస్తున్న ఎర్రబెల్లిని ఈ ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి నుంచి పర్వతగిరికి పంపించాలని పిలుపునిచ్చరు. ఈ ఎన్నిల్లో యశస్వినికి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఆడబిడ్డను పాలకుర్తి నియోజకవర్గానికి అంకితం చేశానని ఆ బిడ్డను ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో తొలి అడుగు వేశానని ఘన చరిత్ర కలిగిన పాలకుర్తి నుంచి పోటీ చేయడం అధృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఓటు వేసి గెలిపిస్తేన ఐదేళ్లు తన మార్క్ చూపిస్తానని తెలిపారు. మంత్రి దయాకర్ రావును ఓడించడమే తన లక్ష్యమన్నారు. సేవ చేసే ఝాన్సీ రెడ్డి కుటుంబం నుండి వచ్చానని వెనకడుగు వేయబోనని తెలిపారు. కుట్రలు చేసి ఝాన్సీ రెడ్డిని ఇబ్బందులు పెట్టారని, దానికి ఎర్రబెల్లి మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, మహిళా నాయకురాలు ఉష, స్రవంతి, మాలోతు సునిత, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి

*గార్ల, అక్టోబర్30 ప్రభాతవార్త:*

పెట్టుబడి పెట్టి పండించిన పంటకాస్త చేతికందే సమయంలో నీరందక ఎండిపోతున్న వరిపంటలకు ఎకరాకు 30వేల రూపాలయు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఏఐకెఎంఎస్ మండల కార్యదర్శి పాకవెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలపార్టీ ఆద్వర్యంలో పెద్దకిష్టాపురంలోని వరిపంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు బంగారయ్య కుంట కింద వందలాది ఎకరాలను పేదమద్య తరగతి రైతులు సేద్యం చేసుకుంటున్నారని, బయ్యారం చెరువు నుండి గార్లపెద్దచెరువుకు ఎర్రకాలువ పారకం ద్వారా బంగారయ్య కుంటకు నీరందేదని, నీళ్ళురాకపోవడంతో పంటు ఎండిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అద్యక్షులు నాదెండ్ల శ్రీనివాస్, పాక సత్యం, వీరన్న, భిక్షం, వినయ్‌కుమార్, తదితరులున్నారు.

## శ్రీకాంత్‌రెడ్డిని కలసిన మురళీనాయక్



మహబూబాబాద్ రూరల్, అక్టోబర్30, ప్రభాతవార్త
మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ సోమవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డిని ఆయన స్వగృహం రెడ్యాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ అభ్యర్థి మురళీనాయక్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా భవిష్యత్తు కార్యాచరణపై చర్చించినట్లు తెలిపారు. ప్రచారానికి తక్కువ సమయం ఉన్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు వారివారి గ్రామాల్లో ప్రతి గడపను చేరుకొని పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేసి పార్టీని విజయపథంలో నడిపించాలన్నారు. అనంతరం మండల నాయకులు నర్సింగం, శ్రీనివాస్‌లతో పాటుగా సోషల్‌మీడియా నాయకులను కలిశారు. ఆయన వెంట నాయకులు సురేందర్, రాజవర్ధన్, మధు, నరేష్, శ్రీకాంత్, చాంద్‌పాషా, రాంకుమార్ తదితరులు ఉన్నారు.

## రెడ్యానాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి

కురవి, అక్టోబర్30, ప్రభాతవార్త
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి డి.ఎస్ రెడ్యానాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు మట్ట చిన్న సైదులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని తట్టుపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కేసిఆర్, డోర్నకల్‌లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేస్తున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లోకి వలసలు వస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత ఎమ్మెల్యే రెడ్యాకే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో రెడ్యానాయక్ గెలుపును ఎవరు ఆపలేరన్నారు. ఆయన వెంట గ్రామపార్టీ నాయకులు, ప్రజలు ఉన్నారు.

## శనిగపురంలో మూకుమ్మడి రాజీనామాలు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్30, ప్రభాతవార్త
మున్సిపాలిటి పరిధిలోని శనిగపురంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. మాజీ సర్పంచ్ ఎల్లంది వెంకటరెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్‌నాయక్‌లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాలకు న్యాయం జరుగలేదన్నారు. మానుకోట మున్సిపాలిటిలో శనిగపురం ఆమడదూరంలో ఉందని, సమస్యలు విలయతాండవం చేస్తున్నాయన్నారు. 2018లో మహబూబాబాద్ మున్సిపాలిటిలో విలీనమైన, శనిగపురం గ్రామ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదన్నారు. గత 10సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో శనిగపురంలో ఎలాంటి అభివృద్ధి జరుగకపోవడం దురదృష్టకరం అన్నారు. అభివృద్ధి పనుల విషయంలో వార్డు కౌన్సిలర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆశించిన అభివృద్ధి చేయని బిఆర్ఎస్‌లో ఉండడం కంటే రాజీనామాలు చెయ్యడమే సరైందన్నారు. తదుపరి నిర్ణయం ఏదైనా శనిగపురం గ్రామ అభివృద్ధే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, బానోత్ భద్రు, భగ్గునాయక్, పద్మం చంద్రయ్య, దేవేందర్, శ్రీనివాస్, దిల్‌సింగ్, కిషన్, భద్రు, దయాకర్, కిషన్, సుమన్, చందులాల్, వెంకటేష్, జెత్రాం, వీరేందర్, నాగులు, వీరన్న, రాంజి, మంత్రు, చక్రు, వెంకన్న, వీరన్న, రాము, శంకర్ పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

గార్ల, అక్టోబర్30 ప్రభాతవార్త:
నవంబర్1న ఖమ్మం పట్టణంలోని ఓయాసిస్ ఫంక్షన్‌హాల్ నందు నిర్వహించే ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ కొమ్రరాజు జగదీష్ కోరారు.. ఉద్యమపార్టిగా ఆవిర్భావించి రాష్ట్రంసాధించుకున్నాక రాజకీయపార్టిగా మారి ఉద్యమకారుల స్థితిగతులను పట్టించుకోకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కాంగ్రెస్‌పార్టి ఉద్యమకారులకు ఇండ్లు నిర్మించి ఆదుకుంటామని మెనిఫెస్టోలో ప్రకటించిందని కాని బిఆర్ఎస్ పార్టి పట్టించుకున్న పాపాన పోవడం లేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో ఉద్యమకారులు జానిమియా, మల్లిబాబు, వెంకట్, శ్రీకాంత్, సాంబశిరావు, శ్రీను, తదితరులున్నారు.

## పరిశ్రమల ఏర్పాటుపై పార్టీలు స్పష్టతనివ్వాలి



మహబూబాబాద్, అక్టోబర్30, ప్రభాతవార్త
జిల్లాలో ఉక్కు, బైరటీస్, సున్నం పరిశ్రమల ఏర్పాటు గురించి రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోలో స్పష్టతనివ్వాలని సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు సంఘాల జిల్లా కార్యదర్శులు కుంట ఉపేందర్, రేషపల్లి నవీన్, హెచ్.లింగన్నలు తెలిపారు. సోమవారం పెరుమాండ్ల జగన్నాధం భవన్‌లో ఏర్పాటు సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ కూడా లేని జిల్లా మహబూబాబాద్ అన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమల ఏర్పాటుకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయన్నారు. బయ్యారంలో ఉక్కుపరిశ్రమ, గార్లలో బైరటీస్, గంగారంలో సున్నం పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా అనేక ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. జిల్లాలో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర జనాభాలో 30శాతానికి పైగా ఉన్న కార్మికులకు కనీస వేతనంగా రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలతో రూపొందించిన వర్కర్స్ మ్యానిఫెస్టోను పోటిచేసే ఎమ్మెల్యే అభ్యర్థులకు, వివిధ రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులకు అందజేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీను, వాసం దుర్గారావు, నర్ర శ్రావణ్, దేవేందర్, బాబు, జబ్బార్ పాల్గొన్నారు.

## ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

మరిపెడ, అక్టోబర్30, ప్రభాతవార్త
ఓటుహక్కును ప్రతి ఒక్కరు నిర్భయంగా వినియోగించుకోవాలని మరిపెడ మూడవ ఎస్సై మౌలానా అన్నారు. సోమవారం జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే ఎతంటివారినైనా సహించేది లేదన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలతోపాటు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఆయన వెంట రెండవ ఎస్సై నిమ్మతోట జీనత్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ట్రైక్ హోండ్ పోటీల నిర్వహణకు రమేష్ ఎంపిక



మహబూబాబాద్ (నెహ్రూసెంటర్)
నలంద డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌గా కల్లెపల్లి రమేష్ వెస్ట్‌జోన్, సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటి ట్రైక్‌హోండ్ పోటీల నిర్వహణకు మేనేజర్‌గా ఎంపికయ్యారని కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ ,ప్రిన్స్‌పాల్ కృష్ణప్రసాద్‌లు సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. 2023=2024 సంవత్సరానికి గాను ట్రైక్‌హోండ్ టోర్నమెంట్ రాజస్థాన్‌లో నవంబరు 2నుండి నవంబరు 5వతేదీవరకు జరుగుతాయని తెలిపారు. రమేష్ ఈ టోర్నమెంట్‌కి కాకతీయ యూనివర్సిటి తరుపున టీమ్ మేనేజర్‌గా ఎంపికైనందుకు కరస్పాండెంట్ ,ప్రిన్‌పాల్ ,అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థి మురళీనాయక్ గెలుపు ఖాయం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్30, ప్రభాతవార్త



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ గెలుపు ఖాయమని మండలపార్టీ మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత అన్నారు. సోమవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఆమె నివాసంలో మాట్లాడుతూ.. మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలు ప్రస్తుత ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో ఇబ్బందులు పడుతున్నారని ప్రజలంతా కాంగ్రెస్‌పార్టీ వైపు చూస్తున్నారన్నారు. అంతేగాకుండా రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను దోపిడి చేస్తుందని దుయ్యబట్టారు. పథకాలు ప్రవేశపెట్టి వాటిని బిఆర్ఎస్ కార్యకర్తలకు కేటాయించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. మహిళల పట్ల గౌరవంతో రాష్ట్రంలో మహిళలు ఉచితంగా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేసే విధంగా పథకాన్ని రూపొందించడం హర్షణీయం అన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అందర్ని కలుపుకొని వెళ్తున్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## గిరిజనుల సమస్యలు పరిష్కరించిన వారికే మద్దతు



మహబూబాబాద్, అక్టోబర్30, ప్రభాతవార్త
లంబాడ గిరిజనుల సమస్యలు పరిష్కరించి అండగా ఉంటారో ఆ పార్టీకే మా మద్దతు ఉంటుందని దీనిపై రెండుమూడు రోజుల్లో స్పష్టమైన ప్రకటన చేస్తామని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మౌళిక సమస్యలు పెండింగ్‌లో ఉన్నటువంటి పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎస్టి కులాలలో అక్రమంగా మరో 12బిసి కులాలను చేర్చి ఏకగ్రీవ క్యాబినెట్ తీర్మానం చేయడం జరిగిందని దానిని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. మైదాన ప్రాంతంలో ఉన్నటువంటి లంబాడి గిరిజనులకు వారి అవసరాల నిమిత్తం ఆరోగ్యం, విద్య, వైద్యం, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనకై ఐటిడిఏలు ఏర్పాటు చేస్తామని హామీలు ఇస్తారో భవిష్యత్తులో ఆయా పార్టీలకు లంబాడి హక్కుల పోరాట సమితి రెండు మూడు రోజులలో కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్, ప్రధాన కార్యదర్శి బోడ శ్రీనునాయక్, యువజన జిల్లా అధ్యక్షుడు ధరావత్ హతిరాంనాయక్, పట్టణ అధ్యక్షుడు బోడ రామునాయక్, మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్‌నాయక్ పాల్గొన్నారు.

## హమాలి కార్మికులు ఐఎఫ్‌టియులో చేరిక




మహబూబాబాద్, అక్టోబర్30, ప్రభాతవార్త
పట్టణంలోని రాజ్‌దాల్ (ఘనశ్యామ్) రైస్‌మిల్లు హమాలి కార్మికులు తెలంగాణ ప్రగతిశీల హమాలి వర్కర్స్ ఫెడరేషన్(ఐఎఫ్‌టియు)లో మేస్త్రి రాజ్‌కుమార్ 25మంది కార్మికులు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పర్వత కోటేష్, హలావత్ లింగన్నల సమక్షంలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పట్ల నిత్యం కార్మికులతో ఉంటూ కార్మికుల పక్షాన నిలబడ్డ ఐఎఫ్‌టియు పోరాటాలను చూసి ఈ సంఘంలో చేరామన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, 55సంవత్సరాల నిండిన కార్మికులకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. హమాలి కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి జబ్బార్, జయశంకర్, బాబు, సంజీవరావు, నాగరాజు, గోపి, శ్రీనివాస్, రామకృష్ణ, గణపతి, వినోద్, అశోక్, రాంబాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 31న ఎన్ఎంఎంఎస్ పరీక్ష ఫీజు చివరితేది

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్30, ప్రభాతవార్త
ఎన్ఎంఎంఎస్ పరీక్ష ఫీజు గడువు నేటితో ముగియనున్నందున ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, టిఎస్ ఎం.ఎస్ ప్రిన్సిపాల్‌లు ఈ యెడాది 8వ తరగతి చదువున్న విద్యార్థిని విద్యార్థులచే దరఖాస్తులు చేయించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు బిఎస్ఈ.తెలంగాణ.ఇన్‌లో చూడాలన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

కురవి, అక్టోబర్30, ప్రభాతవార్త
మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో ఇటీవల దొంగలి సత్తెమ్మ మరణించగా సోమవారం ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, ఏ కష్టం వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట బజ్జూరి పిచ్చిరెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

# గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి : కాంగ్రెస్



నెల్లికుదురు, అక్టోబర్ 30, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నాయకులు మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డిలతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత వ్యవహారాలను(బలరాం నాయక్, మురళినాయక్ వర్గాలుగా ఉన్న)స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేస్తు చేతిగుర్తును గెలిపించుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏకం చేశారు. అనంతరం మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి నేతృత్వంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ ముఖ్య అతిధులుగా పాల్గొన్న సమావేశంలో డాక్టర్ మురళినాయక్ మాట్లాడుతూ...గత 9ఏండ్లుగా బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగుచెంది, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై పాటుపడే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడ్తున్నారన్నారు. నాడు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని గౌరవాన్ని ఇస్తు సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. నేడు సోనియమ్మకు మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ మురళినాయక్‌ను గెలిపించుకుని కానుకగా ఇవ్వాల్సిన బాద్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరు అశోక్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, మండల వర్కింగ్ అధ్యక్షులు మౌనేందర్, నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు, గోగుల మల్లయ్య, మట్ట వెంకట్‌రెడ్డి, గోవర్దన్, బాకరత్నపురం యాకయ్య, సలుగు పూర్ణచందర్, వరిపెల్లి పూర్ణచందర్, తూళ్ళ ప్రణయ్, వీరన్ననాయక్, బండారు మల్లయ్య, శీలం మధు, పల్లె యాకయ్య, పొనుగోటి కిషన్‌రావు, యాకుబ్, తోట యాకయ్య, వర్రె అశోక్, పిట్టల మురళి, ఆకుల నర్సయ్య, అజ్గరలీ, ఎచ్ రవిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఎస్టీసెల్ మండల అధ్యక్షులుగా యాకుబ్‌నాయక్

నెల్లికుదురు, అక్టోబర్ 30, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీసెల్ అధ్యక్షులుగా మండలంలోని తారసింగ్‌బావి తండాకు చెందిన గుగులోతు యాకుబ్‌నాయక్‌ను ఏకగ్రీవంగా నియామకం చేసినట్లు టిపిసిసి మహబాద్ జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు బోడ రవికుమార్ ఓ ప్రకటనలో అందచేసిన నియామక పత్రాన్ని, సోమవారం మండలంలోని పార్వతమ్మగూడెంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశం అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు బైరు అశోక్, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్‌ల చేతుల మీదుగా అందచేశారు.

## తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు ప్రొత్సాహం

తొర్రూరు రూరల్, అక్టోబర్30, ప్రభాతవార్త



గ్రామీణ క్రీడలతోపాటు క్రికెట్ వంటి అంతర్జాతీయ క్రీడల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని కంటాయపాలెం గ్రామంలో వరంగల్ ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుడ్యానికి మాత్రమే కాక కెరిర్‌గా ఎంచుకున్న వారికి అద్భుతమైన భవిష్యత్తు కలిగి ఉందన్నారు. క్రికెట్ క్రీడ అంతర్జాతీయంగా క్రేజ్‌ను సంపాదించుకుందని ఇందులో రాణించిన వారికి ఆర్థికంగా, పేరు ప్రఖ్యాతలు కూడా లభిస్తున్నాయన్నారు. ఇలాంటి టోర్నమెంట్‌ల ద్వారా గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి మంచి అవకాశాలు కల్గిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపిటిసి పల్లె దేవమ్మ, క్రీడా నిర్వహకులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్‌కి ఎంపికైన చిన్నారులు

గార్ల, అక్టోబర్30 ప్రభాతవార్త:

ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలలో జరిగిన బాస్కెట్‌బాల్ పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి జూనియర్, సబ్‌జూనియర్ విభాగం నుండి రాష్ట్ర, జిల్లాస్థాయిలలో ఎంపికైనట్లు గార్ల బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సోమవారం తెలిపారు. 29న ఖమ్మంలో జరిగిన బాస్కెట్‌బాల్ పోటీలో అండర్19 సీనియర్ విభాగంలో గార్ల బాస్కెట్‌బాల్ అసోసియేషన్ తరుపున ఉప్పరి శ్రీవేక్ సిద్దార్థ పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడమేకాకుండా జిల్లా కెప్టెన్‌గా వ్యవహరించాలని సూచించినట్లు వారు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో జరిగిన సబ్‌జూనియర్ అండర్13 విభాగంలో విశ్వశాంతి విద్యాలయంలో 6వతరగతి చదువుతున్న తాళ్ళూరి సాయినూతన్, జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సిరిపంగి అఖిల్ జిల్లాస్థాయిలో ఎంపికైనారు. వీరు నవంబర్4న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొనున్నారని పెర్కొన్నారు. రాష్ట్ర, జిల్లాస్థాయిలో ఎంపిక కావడంపట్ల ఎస్సై బాణోత్ వెంకన్న, జిల్లాపరిషత్ పాఠశాల ప్రదానోపాధ్యాయులు, విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్, అభినందించారు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అద్యక్షులు చలమల నటేష్, కార్యదర్శి సూత్రపు జయశంకర్, ఉపాధ్యక్షులు తోడేటిరాము, కత్తుల ప్రశాంత్, జాయింట్ సెక్రటరీ ఉప్పరి శ్రీనివాస్, బూర్లశేఖర్, రెడ్డిమల్ల ఉమేష్, ట్రెజరరీ అశీష్‌జైన్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్ పవన్, సుమంత్, గద్దపాటి నరసింహరావు, మహేష్, ఏసుమల్ల రాజశేఖర్, ఆజాస్, తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. క్రీఢాకోర్టులో ఇంకా మౌళిక వసతులు కల్పించి క్రీఢాకారులను ప్రోత్సహించాలని అసోసియేషన్ కోరింది.

## దయాకర్‌రావు గెలుపుకోసం సమన్వయంతో కృషిచేయాలి

దేవరుప్పుల, అక్టోబరు 30 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎర్రబెల్లి దయాకర్‌రావు విజయం కోసం కృషిచేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్‌గౌడ్ అన్నారు. దేవరుప్పుల మండలకేంద్రంలోని కడవెండి దొడ్డికొమురయ్యభవన్‌లో బూత్‌స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యనాయకులు మాట్లాడుతూ వివిధ పార్టీల నుంచి నాయకులు కార్యకర్తలు మన పార్టీలో చేరారని, వారందరిని సమన్వయ పరుస్తూ ఎన్నికల్లో మంత్రి దయాకర్‌రావు గెలుపుకోసం కృషిచేయాలని సూచించారు. సీనియర్, జూనియర్ అనే బేధాభావం లేకుండా అందరిని కలుపుకుని ఎన్నికల్లో గెలుపుకోసం కృషిచేయాలన్నారు. గ్రామంలోని బూత్‌లెవల్ నాయకులు ప్రతీ ఓటరును పోలింగ్ బూత్ వరకు తీసుకవచ్చి ఓటువేయించేలా చూడాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారాన్ని ఇంటింటికి తీసుకెళ్లి ఎర్రబెల్లి గెలుపుకోసం పనిచేయాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల ప్రలోభాలకు లొంగకుండా నాయకులు, కార్యకర్తలు గులాబీజెండా గెలుపుకోసం కృషిచేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా తీసుకోవాల్సిన పలు అంశాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి గ్రామ స్థాయిలో బూత్ కమిటీలను ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, బస్వ మల్లేశం, చింతరవి, సుడిగెల హనుమంతు, కొల్లూరు సోమయ్య, ఎండి.మజార్, మనోహర్‌రావు, బాషిపాక భిక్షపతి, పోతిరెడ్డి లీనారెడ్డి, కాశబోయిన నగేష్, నక్క రమేష్, దుబ్బాక రత్నాకర్‌రెడ్డి, కోతి ప్రవీణ్, కాశబోయిన మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 14, 17 అథ్లెటిక్స్ పోటీలు

కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:

వచ్చేనెల 1, 2 తేదీల్లో ఉమ్మడి జిల్లా అండర్ 17 బాలబాలికల అథ్లెటికనస్ ఎంపికలను, అండర్ 14 బాలబాలికలకు అథ్లెటిక్స్, కబడ్డీ, హ్యాండ్‌బాల్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు డీఈవో వెంకటేశ్వరచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనే ఆసక్తి ఉన్న అండర్ 17 క్రీడాకారులు 1వ తేదీ ఉదయం 9 గంటల్లోపు సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మంలో హాజరుకావాలని, అండర్ 14 క్రీడాకారులు నవంబర్ 2వ తేదీన హాజరుకావాలని, ఈ పోటీల్లో పాల్గొనే అండర్ 17 క్రీడాకారులు ఈ విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుంచి ఇంటర్ చదువుతున్న వారు 1.1.2007 తర్వాత జన్మించి ఉండవలెనని, 9,10 తరగతిలో చదువుతున్న వారు హెచ్ఎం ద్వారా స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్సు తీసుకొని రావాలని చెప్పారు.

## గడపగడపకు బిఆర్ఎస్

పెద్దవంగర, అక్టోబర్30, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామదేవత బొడ్రాయికి కొబ్బరికాయలు కొట్టి మండల పార్టీ నాయకులు స్థానిక నాయకులతో కలసి ప్రచారం నిర్వహించారు. మండలపార్టీ ఇంచార్జ్‌లు ఎర్రబెల్లి గోపాల్‌రావు, బియ్యాల సోమేశ్వర్‌రావు, మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, రామచంద్రయ్యశర్మ, యాదగిరిరావు, శ్రీరాం సుధీర్, సమ్మయ్య, రాజు, పాకనాటి సోమారెడ్డి, వెంకన్న, సంజయ్, సునిల్‌రెడ్డి, ఎదునూరి శ్రీనివాస్, కమలాకర్, శ్రీనివాస్, వెంకన్న, వేణు, సోమయ్య, శరబోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## టిక్యతండాలో కాంగ్రెస్‌లో చేరికలు

పెద్దవంగర, అక్టోబర్30, ప్రభాతవార్త

మండలంలోని టిక్యతండావాసులు సోమవారం మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రశేపెట్టిన ఆరు గ్యారెంటి కార్డులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో ధరావత్ చంద్రు, శంకర్, రమేష్, హచ్చమ్మ, నెహ్రు, రాజేందర్‌లు ఉన్నారు.



# బడే నాగజ్యోతి గెలుపుకు కృషి చేయాలి

**గంగారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

ములుగు ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీ నుండి బరిలో ఉంటున్న బడే నాగజ్యోతి గెలుపు లక్ష్యంగా మండలంలో పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య కోరారు. మండలంలోని మర్రిగూడెం గ్రామపంచాయతి పరిధిలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరికల సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్తను బిఆర్ఎస్ కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. బడే నాగజ్యోతిని అధిక మెజారిటీతో గెలిపించి సిఎం కెసిఆర్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సువర్ణపాక కన్నయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరిన 30



మందికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఈసం సమ్మయ్య, చెన్నూరి వెంకన్న, అధికార ప్రతినిధి మాదారపు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.




# కలిసిపోదాం.. గెలుపు కోసం పని చేద్దాం

## బలరాం వర్గీయులతో మురళీనాయక్ భేటీ

**గూడూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

గూడూరు కాంగ్రెస్ శిబిరంలో సోమవారం మరోమారు సందడి చోటు చేసుకుంది. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్ బ్లాక్, మండల కమిటీ నాయకులు, వారి అనుచర గణంతో సమావేశమయ్యారు. సోమవారం సాయంత్రం గూడూరుకు చేరుకున్న మురళీనాయక్ నేరుగా పార్టీ మండల అధ్యక్షుడు రమేష్‌నాయక్ ఇంటికి వెళ్లి అక్కడ పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. పార్టీ టికెట్ ఇచ్చిన తర్వాత మురళీనాయక్ ఈ నెల 29న నియోజకవర్గంలోని అన్ని మండలాలు తిరుగుతూ గూడూరుకు కూడా చేరుకోగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికిన విషయం తెలిసిందే. కాగా ఈ కార్యక్రమానికి బలరాంనాయక్ వర్గీయులుగా ఉన్న పార్టీ బ్లాక్, మండల అధ్యక్షులతో పాటు పలువురు దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి మానుకోట టికెట్ కోసం పోటీ పడిన వారిలో మాజీ ఎంపి బలరాంనాయక్, మురళీనాయక్‌లు ఉండగా మండలంలో పారీ శ్రేణులు కూడా రెండు గ్రూపులుగా విడిపోయి పోటీ కార్యాలయాలు కూడా ఏర్పాటు చేసుకొని ఎవరి కార్యకలాపాలు వారు నిర్వహిస్తూ వచ్చిన విషయం తెలిసిందే. ఎట్టకేలకు కాంగ్రెస్ టికెట్‌ను మురళీనాయక్‌కే ఖరారు చేస్తూ పార్టీ అధిష్టానం నాలుగు రోజుల క్రితం విడుదల చేసిన రెండవ జాబితాలో ప్రకటించింది. టికెట్‌తో నియోజకవర్గానికి తిరిగొచ్చిన మురళీనాయక్ పార్టీ శ్రేణులను సమన్వయ పరచే దిశగా తన ప్రయత్నాలకు వెంటనే తెరలేపారు. ఆదివారం గూడూరుకు వచ్చినప్పుడు కూడా మురళీనాయక్ సమయస్ఫూర్తితో వ్యవహరించారు. బస్టాండ్‌లో కొమురంభీం, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి పార్టీ శ్రేణులకు అభివాదం చేసి వెళ్లారు తప్ప తన పార్టీ కార్యాలయం వైపు వెళ్లే ప్రయత్నం చేయలేదు. అలకలతో ఉన్న పార్టీ నాయకులతో ఇంటికెళ్లి మరీ మాట్లాడి వారిని శాంత పరుస్తానని చెప్పి వెళ్లిన మురళీనాయక్ తిరిగి సోమవారం నియోజకవర్గంలోని మండలాలు తిరుగుతూ ఆరోజు సాయంత్రం గూడూరుకు చేరుకున్నారు. అప్పటికే బ్లాక్, మండల అధ్యక్షులు తమ వర్గీయులతో రమేష్‌నాయక్ ఇంటి వద్ద వేచి ఉండడంతో నేరుగా అక్కడికే వెళ్లిన మురళీనాయక్ మూడు గంటల పాటు సుధీర్ఘంగా వారితో చర్చించినట్లు తెలిసింది. నియోజకవర్గం నుండి టికెట్ ఆశిస్తూ వస్తున్న తాను బలరాంనాయక్‌కు దూరంగా ఉండడానికి ఏర్పడిన పరిస్థితుల గురించి వివరించినట్లు తెలిసింది. ఇదే క్రమంలో తొమ్మిదేళ్లుగా మండలంలో పార్టీని కాపాడుకునేందుకు తాము పడిన ఇబ్బందులను కూడా బ్లాక్ అధ్యక్షుడు కత్తి స్వామి, మండల అధ్యక్షుడు రమేష్‌నాయక్‌లు ఎకరవు పెట్టినట్లు తెలిసింది. మొత్తానికి పార్టీ శ్రేణుల సమన్వయం దిశగా చేపట్టిన మంతనాలు, సుధీర్ఘ చర్చలు సఫలీకృతమైనట్లు తెలిసింది. అంతా కలిసిపోయి గెలుపుకోసం పని చేద్దామని అభ్యర్థించిన మురళీనాయక్ మాటలకు అందరు ఏకీభవించినట్లు తెలిసింది. మరో సిట్టింగ్ తర్వాత పూర్తి స్థాయిలో అందరు కలిసి పని చేయడానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది. ఇంతకాలం ఎవరికి వారే యమునాతీరే అన్నట్లుగా ఉన్న కాంగ్రెస్‌లోని రెండు వర్గాల మధ్య ఏర్పడనున్న సమన్వయం మండలంలో ఆ పార్టీకి కొత్త ఊపును తెచ్చే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు బావిస్తున్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం



**గంగారం, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

ములుగు నియోజకవర్గ ప్రజల సమస్యలపై నిరంతర పోరాటమే తన లక్ష్యమని, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఎల్లవేళలా తాను ప్రజల వెంటే ఉంటానని ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. మండలంలోని తిరుమలగండి, కృష్ణనగర్, మడగూడెం గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన 160 మందికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తిరుమలగండి నుండి 40, కృష్ణనగర్ నుండి 40, మడగూడెం గ్రామం నుండి 80 మంది ఉన్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజల కష్టాల్లో పాలు పంచుకుంటున్నానన్నారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యల గురించి ఏనాడు పట్టించుకోని వారు ఇప్పుడు ఎన్నికల వేళ ప్రజల మధ్యకొచ్చి మాయ మాటలు చెపుతున్నారని, ప్రజలు వీటిని నమ్మి మోసపోవద్దని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి పానుగంటి రాజీనామా

**గూడూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీ గూడూరు పట్టణ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ జనజాగృతి మండల అధ్యక్షుడు పానుగంటి వీరస్వామి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పని చేస్తున్న తాను గతంలో టౌన్ అధ్యక్షుడిగా రెండు సార్లు, ప్రధాన కార్యదర్శిగా మూడు పర్యాయాలు, జన జాగృతి మండల అధ్యక్షుడిగా మూడు సార్లు, టెలికాం అడ్వైజరీ కమిటి సభ్యుడిగా మూడు సార్లు కొనసాగానని, ఉద్యమకాలం నుండి పని చేసిన తనకు ఎమ్మెల్యే వద్ద తగిన గుర్తింపు ఇవ్వలేదని అన్నారు. ఈ క్రమంలో తాను బిఆర్ఎస్‌కు, జన జాగృతికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

# బిజెపి నుండి బిఆర్ఎస్‌లోకి

**నల్లబెల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

మండలంలోని గోవిందాపూర్ గ్రామ బిజెపి శాఖ అధ్యక్షుడు సీనియర్ నాయకుడు పెండ్లి రాజు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పెద్ది పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కరివేదుల వెంకట్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు నమిండ్ల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ కాళీ ప్రసాద్ ప్రమాణ స్వీకారం



## డాక్టర్ కాళీ ప్రసాద్‌కు ప్రశంసల వర్షం

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్‌రావు బాధ్యతలు ప్రమాణ స్వీకరాం చేశారు. హైదరాబాద్‌లోని కిర్లోస్కర్ ఐఎంఎ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి.అశోకన్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్‌రావు మాట్లాడుతూ వైద్యులకు అత్యున్నతమైన ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌లో తెలంగాణ శాఖ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషదాయమన్నారు. అసోసియేషన్ ప్రతిష్టకు వైద్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. తనకు సహకరించి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పగడాల కాళీ ప్రసాద్‌ను ఇండియన్‌మెడికల్ అసోసియేషన్ జాతీయ ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా బాధ్యులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారాఉ. ఈ కార్యక్రమంలో ఐఎంఎ ప్రతినిధులు ద్వారకా నాథ్ రెడ్డి, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ బిఎన్.రావు, డాక్టర్ విజయరావు, డాక్టర్ రాజేందర్ కుమార్ యాదవ్, డాక్టర్ సంపత్ రావు, డాక్టర్ గట్టు శ్రీనివాసులు, డాక్టర్ సిహెచ్ జగన్మోహన్‌రావు, డాక్టర్ పుల్లారావు, డాక్టర్ యశ్వంత్ రావు, హరి, సంధ్యారాణి, మహ్మద్ అలీమ్, జగదీశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎంఎల్ఎన్‌రెడ్డి, ఆనంద్, వరంగల్ వైద్య ప్రముఖులు డాక్టర్ అప్పాల సుధాకర్, డాక్టర్ శేషు మాధవ్, డాక్టర్ సుదీప్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ శ్రీధర్‌రాజు, డాక్టర్ మెహన్‌రావు, డాక్టర్ కస్తూరి ప్రమీల, డాక్టర్ సంధ్య, డాక్టర్ హరితో పాలు రాష్ట్ర నలుమూలల నుంచి వైద్యులు హాజరయ్యారు.

# తూర్పులో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

## గడపగడపకు ఆరు గ్యారంటీ పథకాలు

## ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం వేడెక్కుతుంది. సోమవారం కాంగ్రెస్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిని కొండా సురేఖ గెలుపు కోసం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. 26వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మడిపెల్లి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లు, మహిళల కోలాటాలతో సత్య హస్పిటల్ నుంచి కార్యకర్తలు, అభిమానులతో మురళీధర్‌రావు గడపగడపకు ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి అస్వస్థతకు గురైన తన సతీమణి కొండా సురేఖ గెలుపు కోసం మొదటిసారిగా కొండా మురళీధర్‌రావు స్వయంగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ప్రతి కుటుం బాన్ని పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని, ఆ పథకాల గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ముఖ్య నాయకులు యవకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నాం

**మహబూబాబాద్, అక్టోబర్30, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి శశాంక ఉన్నతాధికారులకు నివేదించారు. సోమవారం ఐడివోసిలోని వీడియో కాన్ఫరెన్స్‌లో ఢిల్లీ నుండి సినియర్ ఎన్నికల కమీషనర్ నితేష్‌వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైద్రాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ముఖ్య అధికారి వికాస్‌రాజ్ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలసి పాల్గొనగా జిల్లా కలెక్టరేట్ నుండి ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక, ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్, అదనపు కలెక్టర్ డేవిడ్, రిటర్నింగ్ అధికారులతో కలసి వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక వివరిస్తూ.. ఎన్నికల సిబ్బందికి విధులు కేటాయించడం జరిగిందని, సప్లమెంటరీఓటర్ల నివేదిక కోరకు 6,7,8 ఫారాల పరిశీలన సకాలంలో పూర్తి చేస్తామన్నారు. అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తామని, సువిధ అనుమతులు త్వరితగతిన ఇస్తున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ల పంపిణీకై అధికారులను సన్నదం చేస్తున్నా మన్నారు. ఎపిక్ కార్డులను ఓటర్లకు సత్వరమే అందేలా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పిల్‌పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, నవంబర్ 3న ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని సన్నదంగా ఉంటున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రిటర్నింగ్ అధికారులు, పోలీస్ అధికారులు, సంబందిత జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## -ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్

**పరకాల,అక్టోబర్ 30, ప్రభాతవార్త**

విధి నిర్వహణలో కర్తవ్యమే లక్ష్యంగా ప్రాణ త్యాగం చేసి అమరులైన పోలీసులను సమాజం ఎప్పటికీ మరువదని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని పరకాల సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సోమవారం పట్టణంలోని జిఎంఆర్ గార్డెన్‌లో జరిగిన ఈ మెగా రక్తదాన శిబిరాన్ని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ ప్రారంభించారు. యువకులు తరలివచ్చి దానం చేయడం విశేషం. ఈ సందర్భంగా డీసీపీ రవీందర్ మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేస్తున్నద న్నారు. అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవి ష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. ప్రతీ ఒక్కరూ అమరుల త్యాగాలను నిత్యం స్మరించు కోవాలన్నారు. అమరుల త్యాగ ఫలంగానే నేడు దేశం, రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాం తంగా ఉన్నార న్నారు. పేద ప్రజలు, బాధితులకు సత్వర న్యాయం అందించడం, ధర్మం పక్షాన నిలిచి మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేసినప్పుడే అమరుల త్యాగానికి నిజమైన నివాళి అని తెలిపారు. థలసేమియా, కేన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ పేషంట్లు, బ్లడ్ కేన్సర్ రోగులు, హిమోఫీలియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి, తదితర జబ్బులతో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని, రక్తదానం చేయడం అనేది ఇక సామాజిక సేవా కార్యక్రమం అని, రక్తదానం మహాదానమని, రక్తదానంపై అపోహాలు వద్దన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏసిపి కిషోర్ కుమార్, పరకాల, శాయంపేట, ఆత్మకూర్ సిఐలు వెంకటరత్నం, మల్లేశం, సబ్ డివిజన్‌లోని ఎస్సైలు, సిఆర్పిఎఫ్ జవాన్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కష్టం ఉన్నచోట కాంగ్రెస్ ఉంటుంది : ఎమ్మెల్యే సీతక్క

*మొదటి పేజి తరువాయి :*

మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ప్రతి ఇంటికి రూ.500 లకే గ్యాస్ సిలండర్, పింఛన్ దారులకు రూ.4000 లు, ప్రతి ఇంటికి 200 యునిట్ల విద్యుత్, 5 లక్షలకు ఇందిరమ్మ ఇల్లు, కళ్యాణ లక్ష్మితో పాటు తులంబంగారం ఇస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గృహలక్ష్మి పేరుతో మోసం చేసింది తప్ప ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు. పోడు భూముల పై పనికి రాని హక్కు పత్రం ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే శాశ్వత హక్కు పత్రం ఇస్తూ భూమి మార్పిడి కూడా చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ద్వారానే పోడు భూములు వచ్చాయని అన్నారు. కేసిఆర్ గెలువగానే 500 కోట్లుపెట్టి ఇల్లు కట్టుకున్నాడని 10 సంవత్సరాలైనా ఒక్క ఇల్లు ఇవ్వలేదని అన్నారు. ప్రతి పల్లెకు ప్రతి గామానికి మూడు పంటలకు



సాగునీరు ఇస్తుందని అన్నారు. తాను ఓట్ల మనిషిని కాదని ప్రజల కష్టాలను తీర్చే మనిషిని అన్నారు. కరోనా కష్టకాలంలో బీఆర్ఎస్ కార్యకర్తలు తమ ప్రాణాలను కాపాడు కోవడం కోసం ఇంట్లోనే ఉన్నారు తప్ప ప్రజల ప్రాణాల గురించి పట్టించు కోలేదని, ఆ సమయంలో ప్రాణా లకు తెగించి గ్రామాల్లో ప్రజల ప్రాణాలు కాపాడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి పుల్సం పుష్పలత శ్రీను, ఎంపీపీ బానోతు విజయ రూప్‌సింగ్, ఎంపీటీసి పుష్పలతనరేందర్, వేలుబెల్లి సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మిసురేందర్, జిల్లా నాయకులు నావణ్య వెంకన్న, సుంకర బోయిన మొగిలి, వజ్జ సారయ్య, బిట్ల శ్రీను, ఉల్లెంగుల రమేష్, తదితరలు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అన్ని భూములకు పట్టాలు ఇస్తా: పెద్ది

**ఖానాపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

నియోజకవర్గంలో అసైన్డ్ భూములన్నింటికి హక్కులు కల్పించి పట్టాలు ఇస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వ్యక్తిగా మరో మారు మీ ముందుకు వచ్చి ఓటు అడుగుతున్నానని టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బుదరావుపేట గ్రామంలో సోమవారం ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వ్యక్తిగా పాఖాలకు గోదారి జలాలు తీసుకొచ్చానని గత 60 సంవత్సరాల్లో జరగని అభివృద్ధిని ఐదేండ్లలో చేసి చూపించానని అన్నారు. ప్రతిపక్ష నాయకులు చెప్పే మాటలను నమ్మవద్దని మరోసారి మీ బిడ్డగా మీ వద్దకు వస్తున్నానని ఆశీర్వదించాలని కోరారు. బుదరావుపేట గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 3లో ఉన్నటువంటి భూములన్నిటికి హక్కులు కల్పిస్తామని గోదావరి జలాలతో పోడు భూములను సస్యశ్యామలం చేస్తామన్నా ఈ కార్యక్రమంలో యువనాయకుడు రాణాప్రతాప్‌రెడ్డి, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, బుదరావుపేట సర్పంచ్ ప్రవీణ్‌తో పాటు మండల ముఖ్య నాయకులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.



# ఓటుహక్కు వినియోగించుకోలేని వృద్దులకు ఇంటి వద్దే అవకాశం

**మహబూబాబాద్, అక్టోబర్30, ప్రభాతవార్త**



ఓటుహక్కు వినియోగించుకోలేని వయోవృద్దులకు ఇంటి వద్ద నుండే ఓటుహక్కు వినియోగించుకునేలా ఎలక్షన్ కమీషన్ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు. సోమవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 80సంవత్సరాలు దాటి పోలింగ్ కేంద్రాలకు రాలేక, ఓటుహక్కు వినియోగించుకోలేకపోతున్న వయోవృద్దులకు, దివ్యాంగులకు ఓటుహక్కు వినియోగించడంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ.. జిల్లాలోని రెండు నియోజకవర్గ మండలాల్లో ఉన్న 12667మంది వ్యాంగులకు గాను 10385మందికి ఫారం 12డి అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా 80సంవత్సరాలు దాటిన 6304మంది వృద్దు ఓటర్లు ఉండగా 4175మందికి ఫారం 12డిని అందజేశామన్నారు. గతంలో వృద్దులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆటోలలో, పోలింగ్ కేంద్రాలకు తరలించే వారిని వీల్‌చైర్‌లలో తీసుకెళ్లి ఓటు వేయించడం జరిగేదని ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలలో ఓటువేయలేని వృద్దులు, దివ్యాంగులకు ఇంటి నుండే ఓటు వేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మహిళ శిశుసంక్షేమ అధికారిణి వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, జిల్లా వయోవృద్దుల సంఘం అధ్యక్షుడు రుద్రారపు ముత్తయ్య, సెక్రటరీ ఉల్లి విశ్వనాధచారి, రవీంద్రగుప్తా, రాజలింగం, రాంరెడ్డి, కాటి ఉపేందర్, వయోవృద్దులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో పీఓల పాత్ర కీలకం

**ములుగు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :**



ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాలలో జరిగిన ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్‌లతో రెండవ రోజు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు రిటర్నింగ్ అధికారి, ఐటిడీఏ పీఓ అంకిత్ కలిసి పాల్గొన్నారు. పోలింగ్‌కు ఒక రోజు పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధులు ఏమిటి అనేది స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్, చనిపోయిన వారి వివరాలు ఉంటాయని, మార్క్ చేయబడి ఉంటాయని, ఓటు వేయడానికి వచ్చే ఓటరు వద్ద నుండి మొదటి ప్రాధాన్యత ఎపిక్ కార్డుతో 12 రకాల ఇతర గుర్తింపు కార్డులను వినియోగించుకోవచ్చునని తెలిపారు. పోలింగ్ కు ఒక రోజు ముందు పోలింగ్ కేంద్రాలలో కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన ప్రతి విషయాన్ని బుక్ లెట్ రూపంలో అందించడం జరుగుతుందని, రెండవ రోజు 382 మంది శిక్షణకు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జి.పాణిని, సిపిఓ ప్రకాశ్, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ ఆఫీసర్ అప్పని జయదేవ్, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.